

కోనాం ఆయకట్టుకు నీరు విడుదల రేపు

చీడికాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కోనాం జలాశయం నుంచి ఆయకట్టుకు ఈనెల 25వ తేదీ నుంచి నీటిని విడుదల చేయనున్నట్టు ప్రాజెక్టు ఏఈఈ సత్యనారాయణదొర తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ, నీటి సంఘాలు, ఆయకట్టు రైతుల వినతి, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి లాంఛనంగా గేట్లు ఎత్తి కాలువలకు నీటి విడుదలను ప్రారంభిస్తారని చెప్పారు. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 101.25 మీటర్లు కాగా ప్రస్తుతం 95.35 మీటర్లు వుందని ఆయన తెలిపారు.



ఏయూ కన్వెన్షన్ హాల్లో జరిగిన 'హరి హర వీరమల్లు' చిత్రం ప్రీ రిలీజ్ వేడుకలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

విశాఖ నా గుండెల్లో ఉంటుంది

నగరంతో ప్రత్యేక అనుబంధం

- ఇక్కడి భీమిలి గెస్ట్ హౌస్, సంగం, శరత్ థియేటర్ ప్రాంతాల్లో నటన నేర్చుకున్నా
- సత్యానంద్ మాస్టారు ఉత్తరాంధ్ర ఆట, పాటను అణువణువునా నా గుండెల్లో నింపారు
- 'హరిహర వీరమల్లు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో, ఏపీ డిప్యూటీ సీఎం కె.పవన్ కల్యాణ్



నట గురువు సత్యానంద్‌ను సత్కరించి పాదాలకు నమస్కరిస్తున్న పవన్ కల్యాణ్. పక్కన హీరోయిన్ నిధి అగర్వాల్

విశాఖపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి):
విశాఖతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తాను ఇక్కడి భీమిలి గెస్ట్‌హౌస్, సంగం, శరత్ థియేటర్‌ల ప్రాంతంలో నటన నేర్చుకున్నానని నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన హీరోగా నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ బుధవారం సాయంత్రం ఆర్కే బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ తన పేరు పవనం అని, తిరుగుతూ ఉంటానన్నారు. 'మనం పవనాలు అయితే అవి కూపస్థ మండూకాలు. అవి బావిలో కప్పలు. అవి అలానే మాట్లాడతాయి' అంటూ ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ కొందరిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విశాఖ తన గుండెల్లో ఉంటుందని పవన్ స్పష్టం చేశారు. 'బైబైయ్యే బంగారు రమణమ్మా'.., 'లబోలబో లబరి గాజులు'...పాటలు పాడిన పవన్ కల్యాణ్... తనకు నటనలో ఓనమాలు నేర్పిన సత్యానంద్ మాస్టారు ఉత్తరాంధ్ర, ఆట, పాట గుండెల్లో అణువణువూ నింపేశారన్నారు. సినిమాల గురించి చెప్పాలంటే తనకు సిగ్గు అన్నారు. అయితే డోలీ మోతలతో ఇబ్బందిపడే గ్రామాలకు రోడ్లు వేయించగలనని, తనను తిట్టే ప్రత్యర్థి పార్టీల సర్పంచులకు అడగకుండా నిధులు మంజూరు చేయగలనన్నారు. తనకు ఇవ్వడమే తప్ప అడగడం తెలియదన్నారు. సినిమాను ... మిగతా 8వ పేజీలో

పంట కాలువలకు పూర్వ వైభవం

ఉపాధి హామీ పథకం, డీఎంఎఫ్ నిధులతో పూడిక తొలగింపు

- వర్షం నీరు ప్రవహించే మురుగునీటి పారుదల కాలువల్లో కూడా..
- ఇప్పటికే చాలావరకు పనులు పూర్తి
- పంట పొలాలకు సాఫీగా నీరు
- రైతులకు తీరనున్న కష్టాలు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)
జనవనరుల శాఖ పరిధిలోని పంట కాలువలకు మహర్దశ పట్టనుంది. ఉపాధి హామీ పథకం నిధులతో ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో సాగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులు జరుగుతున్నాయి. మరికొన్ని కాలువల్లో పూడిక తొలగించేందుకు కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా మినరల్ ఫండ్ (డీఎంఎఫ్) నుంచి రూ.2.93 కోట్లు కేటాయించారు. ఐదేళ్ల నుంచి పెరిగిపోయిన తుప్పలు, పేరుకుపోయిన పూడికకు తొలగిస్తుండడంతో కాలువలకు పూర్వ వైభవం కనిపిస్తున్నది. పనులు పూర్తయితే పొలాలకు సాగునీరు సాఫీగా అందుతుందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మునగపాక మండలం ఉమ్మలాడ వద్ద పూడిక తీసిన తరువాత కృష్ణంరాజు కాలువ

పంటల సాగుకు నీరు ఎంతో ముఖ్యంగా. పొలాలకు నీరు అందాలంటే కాలువలు సక్రమంగా వుండాలి. కానీ వైసీపీ అధికారంలో వున్నప్పుడు సాగునీటి వనరులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. పంట కాలువల్లో ఒక్క ఏడాది కూడా పూడిక తీత, తుప్పలు తొలగింపు, ఇతర మరమ్మతు పనులు చేపట్టిన పాపానపోలేదు. దీంతో రిజర్వాయర్లు, ఆనకట్టలు, చెక్‌డ్యామ్‌ల నుంచి నీటిని విడుదల చేసినప్పటికీ కాలువలు సరిగా పారక.. పొలాలకు సకాలంలో నీరు అందేది కాదు. ముఖ్యంగా ఆయకట్టు చివరి భూములు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు వాగులు, గెడ్డలు వంటి మురుగునీటి పారుదల కాలువల్లో పూడికలు తీయించకపోవడంతో వర్షం నీరు సరిగా ప్రవహించక, పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఈ సమస్యలను రైతులు పలుమార్లు అప్పటి వైసీపీ పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాలువల్లో పూడిక తీత, తుప్పలు తొలగింపు, గేట్లకు మరమ్మతులు, ఇతర చిన్నాచితకా పనులకు తొలి ప్రాధాన్యం ఇచ్చింది. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో దాదాపు అన్ని మండలాల్లో పంట కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. చాలాచోట్ల ఇప్పటికే పూర్తయ్యాయి.



అనకాపల్లి మండలం కొండుపాలెం వద్ద పోతుకొండ గెడ్డలో ఎక్స్‌కవేటర్లతో పూడిక తీత పనులు

ఇదిలావుండగా అనకాపల్లి, ఎలమంచిలి నియోజకవర్గాల పరిధిలో సుమారు 13 వేల ఎకరాలకు సాగునీరు అందించే కాలువల్లో పూడిక తొలగించేందుకు కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా మినరల్ ఫండ్ (డీఎంఎఫ్) రూ. 2.93 కోట్లు కేటాయించారు. అనకాపల్లి, సబ్బవరం మండలాల సరిహద్దులో వున్న పోతుకొండగెడ్డకు అనుసంధానంగా సుమారు 48 కిలోమీటర్ల పొడవుగల పంట కాలువల్లో యంత్రాల సాయంతో పూడిక తొలగించే పనులు చేపట్టారు. ఇందుకోసం ... మిగతా 8వ పేజీలో

టిడ్కో లబ్ధిదారులకు నోటీసులు

బ్యాంకు రుణాలకు అనర్హులైన 341 మందికి జారీ చేసిన అధికారులు

- స్పందించిన 290 మంది లబ్ధిదారులు
- నగదు చెల్లించడానికి కొంత గడువు ఇవ్వాలని వినతి



నర్సీపట్నంలో టిడ్కో గృహ సముదాయం (ఫైల్ ఫొటో)

నర్సీపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి):
మునిసిపాలిటీ పరిధిలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాల్లో ఫ్లాట్లు పొందిన లబ్ధిదారుల్లో 60 సంవత్సరాలు పైబడిన, సిబిల్ స్కోర్ లేని వారికి అధికారులు నోటీసులు జారీ చేశారు. వీరికి బ్యాంకు రుణాలు మంజూరు కాకపోవడంతో ఆయా సొమ్మును సొంతంగా చెల్లించాల్సి రావడమే ఇందుకు కారణమని తెలిసింది. మొత్తం 341 మందికిగాను ఇంతవరకు 290 మంది సమాధానాలు ఇచ్చారు. అయితే నగదు చెల్లించడానికి కొంత గడువు కోరుతున్నారు.

మునిసిపాలిటీలో సొంత ఇల్లు లేని నిరుపేదలకు గత టీడీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులను గుర్తించిన అధికారులు 2,448 ఫ్లాట్లు మంజూరు చేశారు. 300, 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్లు, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ల నిర్మాణం చేశారు. అప్పట్లో మంత్రిగా వున్న అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా 1,480 మందికి, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరో 968 మందికి టిడ్కో గృహాల మంజూరు పట్టాలు ఇచ్చారు. పునాదుల స్థాయిలో ఉన్న 624 ఫ్లాట్ల నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఆయా లబ్ధిదారులకు జగనన్న కాలనీల్లో స్థలాలు కేటాయించింది. టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల్లో 384 మంది సింగిల్ బెడ్ రూమ్ (300 చ.అ.) ఫ్లాట్లకు సంబంధించి గత ప్రభుత్వం పూర్తి రాయితీ ఇచ్చింది. మిగిలిన 1,440 మంది లబ్ధిదారులలో 926 మందికి బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయి. 13 మంది బ్యాంకు రుణం తీసుకోకుండా సొంత డబ్బులు చెల్లించారు. 16 మందికి బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియ జరుగుతున్నది. ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న 144 ఫ్లాట్లకు సంబంధించిన లబ్ధిదారులకు రుణాలు మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కాగా సిబిల్ స్కోర్ సమస్య, 60 ఏళ్లు పైబడిన వారు, ఫ్లాట్లు తీసుకోవడానికి ముందుకు రాని వారు 341 మంది ఉన్నారు. రుణాలు మంజూరు కాని వారు ప్రభుత్వం ఇచ్చే రాయితీ పోను మిగిలిన (సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌కి రూ.3.15 లక్షలు, డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌కి రూ.3.65 లక్షలు) సొమ్ము చెల్లించాలంటూ అధికారులు నోటీసులు జారీ చేశారు. వీరిలో నలుగురు డబ్బులు చెల్లించడానికి ముందుకు వచ్చారు. 290 మంది నోటీసులకు సమాధానాలు ఇచ్చారు. 41 మంది స్పందించలేదు.

మొదలుకాని మౌలిక వసతుల పనులు

టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌలిక సదుపాయాలు పనులు ... మిగతా 8వ పేజీలో

అంకితభావంతో విధులు నిర్వర్తించండి

- విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టీ



ప్రొబేషనరీ ఎస్‌ఐలతో డీఐజీ గోపినాథ్ జట్టీ

విశాఖపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి):
అంకిత భావంతో విధులు నిర్వహించాలని ప్రొబేషనరీ ఎస్‌ఐలకు విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్‌జట్టీ సూచించారు. శిక్షణ పూర్తిచేసుకుని వచ్చిన 49 మంది (33 మంది పురుషులు, 16 మంది మహిళలు) ప్రొబేషనరీ ఎస్‌ఐలు బుధవారం విశాఖ నగరంలోని రేంజ్ కార్యాలయంలో డీఐజీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, సేవాతత్పరత ముఖ్యమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, వృత్తిపరంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పోలీసు స్టేషన్‌లో విధులు, రికార్డుల నిర్వహణ, స్థానిక చట్టాలు, భౌగోళిక పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రొబేషనరీ సమయంలో సీనియర్లు, సహచర ఉద్యోగులు, ప్రజలతో విశ్వాసపూర్వక సంబంధాలు ఏర్పరచుకోవాలని, అప్పుడే సమర్థ పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు ఎస్పీలు మహేశ్వరరెడ్డి, మాధవరెడ్డి, వకుల్ జిందాల్, అమిత్‌బర్దర్ ప్రొబేషనరీ ఎస్‌ఐలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాక్టికల్ శిక్షణ కోసం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు పది మంది చొప్పున, విజయనగరం జిల్లాకు తొమ్మిది మందిని కేటాయించారు.

ఆలయ స్థలం అన్యాక్రాంతం

శ్రీరాంపురంలో 25 సెంట్ల భూమిలో కొబ్బరి చెట్లు నరికివేత

- యంత్రాలతో చదును.. ప్లాట్లుగా అమ్మకానికి సన్నద్ధం?
- రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు విమర్శ



చదును చేసిన రామాలయం స్థలం

పాయకరావుపేట రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి):
మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో రామాలయానికి చెందిన సుమారు 25 సెంట్ల స్థలం అన్యాక్రాంతం అవుతున్నది. ఆలయానికి ఆనుకొని వున్న ఈ స్థలంలో కొబ్బరి చెట్లను నరికి వేసి చదును చేశారు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి.

శ్రీరాంపురం గ్రామంలో ఒక కుటుంబానికి చెందిన పూర్వీకులు.. ఇక్కడ ఉన్న రామాలయానికి దశాబ్దాల కిందట సుమారు 14 ఎకరాల వ్యవసాయ భూమి, ఆలయానికి ... మిగతా 8వ పేజీలో

రహదారి ఛిద్రం

అధికారుల నిర్వాకంతో చోడవరం-చీడికాడ రోడ్డులో అధ్వానంగా డ్రైనేజీ కాలువలు

- పూడిక తీయకపోవడంతో రోడ్డుపైకి ప్రవహిస్తున్న మురుగునీరు
- వాహనాల రాకపోకలతో ఎక్కడికక్కడ గోతులు



ఐటీఐ కాలనీ వద్ద రహదారిపై ఏర్పడిన గోతులు



ఐటీఐ కాలేజీ వద్ద రోడ్డును ముంచెత్తిన మురుగునీరు

చోడవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి):
స్థానిక పంచాయతీ అధికారుల నిర్వాకంతోపాటు, ఆర్ అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం రెండు నియోజకవర్గాలను కలిపే చోడవరం- చీడికాడ ప్రధాన రహదారి దయనీయ స్థితికి చేరుకుంటున్నది. చోడవరం నుంచి చీడికాడ వెళ్లే రహదారిని గతంలో చక్కగా అభివృద్ధి చేశారు. అయితే డ్రైనేజీ కాలువల నిర్వహణ సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తున్నది. నీటిలో నుంచి వాహనాలు వెళుతుండడంతో టైర్ల ఒత్తిడితో రోడ్డు పాడైపోతున్నది. ముఖ్యంగా ... మిగతా 8వ పేజీలో

తేలికపాటి జల్లులు

- చల్లబడిన వాతావరణం
- రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

అనకాపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి):
బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో జిల్లాలో బుధవారం ఆకాశం మేఘావృతమైంది. పలుచోట్ల మోస్తరు జల్లులు పడ్డాయి. వాతావరణం చల్లగా వుండడంతో ఉష్ణోగ్రతలు తగ్గాయి. కాగా రానున్న 48 గంటల్లో విస్తారంగా వర్షాలు కురిసే అకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. వర్షంతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం వుండడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తహసీల్దార్లు, ఎంపీడీఓలు మండల కేంద్రాల్లోనే వుండాలని, విపత్కర పరిస్థితులు ఏర్పడితే సహాయ చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశించారు.

రాచపల్లిలో సంయుక్త సర్వే

- రెవెన్యూ, అటవీ శాఖలకు ఎంత భూమి ఉందో గుర్తించడానికి అధికారుల చర్యలు
- వాకరోడ్డు నిర్మాణం రెవెన్యూ భూమిలోనే చేపట్టినట్టు నిర్ధారణ



సంయుక్త సర్వే చేయిస్తున్న రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు

మాకవరపాలెం, జూలై 23 (ఆంధ్రజ్యోతి):
మండలంలోని రాచపల్లి రెవెన్యూ పరిధి, ఎరకన్నపాలెంలో 737 సర్వే నంబరులో ఉన్న భూమిని రెవెన్యూ, అటవీ శాఖల అధికారకులు బుధవారం సంయుక్త సర్వే చేశారు. అయితే రెండు రోజుల కిందట రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి బోర్డును ఏర్పాటు చేయగా, బుధవారం సర్వే ఏడీ అధ్వర్యంలో ఇరు శాఖల అధికారులు మరోసారి సర్వే చేయించారు. ఈ సర్వే నంబరులో సుమారు 1,600 ఎకరాల కొండపోరంబోకు భూమి ఉంది. ఇందులో కొంతభూమిని చిన్న, సన్నకారు రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈ భూమి మధ్యలో నుంచి రైతులు వాక రోడ్డు నిర్మాణం ... మిగతా 8వ పేజీలో

సమస్యల పరిష్కారానికి 'జనవాణి' చక్కని వేదిక

» ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారానికి 'జన వాణి' చక్కని వేదికని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. పట్టణం లోని జడ్పీ అతిథి గృహం ఆవరణలో బుధవారం నియోజకవర్గస్థాయి జన వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత అధికా రులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపేలా కృషి చేయాలన్నారు. ఒకవేళ పరిష్కారం కాకుంటే అందుకు గల వివరాలను తనకు తెలియజేయాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి 143 మంది విచ్చేసి అర్జీలను సమర్పించారు. పెదపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తగినన్ని సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకుడు బొద్దపు శ్రీను తెలిపారు. అలాగే, మరికొంత మంది సమ స్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లవుడు లోవరాజు, ఊటకూటి రమేష్, కొఠారు శ్రీను, గుర్రాల శేఖర్, కర్రి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు

» సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లండి » పార్టీ ముఖ్య శ్రేణుల సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు



టీడీపీ కార్యకర్తల సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు

ఎలమంచిలి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ కానున్నాయని, పార్టీలో కష్ట పడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉం టుందని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వర రావు అన్నారు. పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలో గల పార్టీ ముఖ్య నేతల సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రగడ మాట్లాడుతూ పార్టీ కోసం అహ ర్నిశలూ శ్రమి స్తున్న వారిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌లు గుర్తిస్తున్నారన్నారు. అటువంటి వారం దరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని సూచించారు. ప్రజారంజక పాలన కూటమితోనే సాధ్యమన్న నమ్మకం ప్రజల్లో కలుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ కష్టపడిన వారిని గుర్తించ డం టీడీపీకే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఎంతో దూరదృష్టితో అడుగులు వేస్తార ని, ఆయన ఆశయాలకు అనుగు ణంగా అంతా సమ ష్టిగా సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పార్టీ కార్యనిర్వాహక కార్య దర్శి సాయికృష్ణ, జి ల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌బాబు, పార్టీ మునగపాక మం డల అధ్యక్షుడు పెంటకోట విజయ్, నాయకులు ఇత్తం శెట్టి రాజు, ఎరిపిల్లి చిట్టిబాబు, ఎరిపిల్లి అజయ్, ఉల్లిం గల గోవింద, పాలపిని అప్పారావు, దేశంశెట్టి వెంక రమణ, రవిరాజు తదిత రులు పాల్గొన్నారు.

నారుమడి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన


రైతులకు సూచనలిస్తున్న ఏవో

రాంబిల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : రాజకోడూరు, హరిపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండల వ్యవసాయాధికారిణి పి.హేమంత మాట్లాడుతూ విత్తనశుద్ధి, నారుమడి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. హరిపు రంలో 15 ఎకరాల్లో సాగవుతున్న సజ్జ పంటను పరిశీ లించారు. అన్నదాత సుఖీభవ పథకంలో 203 మంది రైతుల అకౌంట్లకు ఎన్‌పీసీఐ లింక్ కాలేదని, అటువంటి వారు రైతు సేవా కేంద్రాల సిబ్బందించాలన్నారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు 'కైట్స్' విద్యార్థిని ఎంపిక


విష్ణుప్రియను సత్కరిస్తున్న యాజమాన్యం

అచ్యుతాపురం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి రగ్బీపోటీలకు తమ కళా శాల విద్యార్థిని విష్ణుప్రియ ఎంపికైనట్టు ఇక్కడి కైట్స్ జూనియర్ కళాశాల కరస్పాం డెంట్ రెడ్డి చిరంజీవి తెలిపారు. ప్రథమ సం వత్సరం చదువుతున్న ఈ విద్యార్థిని ఇటీవల జార్ఖండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపించడంతో జాతీయస్థాయికి ఎంపికైనట్టు చెప్పారు. అనంతరం అమెను సత్కరించి, ఆర్థిక సహాయం అందజేశారు. కోచ్ వెంకట్, అడిగర్ల శంకర్, సీరందాస్ బాబ్జి, సన్యాసిరావు పాల్గొన్నారు.

కొండచిలువ హతం

ఎలమంచిలి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లైనుకొత్తూరు కాలనీ సమీ పంలో బుధవారం రాత్రి కొండచిలువ హల్ చల్ చేసింది. దీనిని చూసినవారు హడలిపో యారు. కాలనీలోని ఓ ఇంట్లోకి సుమారు పన్నెండు అడుగుల పాము ప్రవేశిస్తుండ డాన్ని పలువురు గుర్తించారు. చేసేది లేక చివరకు హతమార్చారు.

మండల సమావేశానికి సకాలంలో రాకుంటే ఎలా..?

» పలువురు అధికారుల తీరుపై సభ్యులు ఆగ్రహం » వాడీవేడిగా మునగపాక మండల సర్వసభ్య సమావేశం


సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి, ఇతర అధికారులు

మునగపాక, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మునగపాక మండల సర్వసభ్య సమా వేశం వాడీవేడిగా సాగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశానికి పలువురు అధికారులు హాజరు కావడం జాప్యం జరిగింది. గంట సేపు నిరీక్షించిన ఎంపీటీసీ సభ్యులు, సర్పం చులు నిరసన తెలియజేస్తూ కార్యాలయం ముందు నినాదాలు చేశారు. దీనిపై ఎంపీడీవో ఎం.ఉషారాణి చొరవ తీసుకొని ఇకపై ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్యాలయంలోకి విచ్చేశారు. అనంతరం ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. తల్లికి వం దనం పథకానికి అర్హులెందరు, ఎంత మందికి వచ్చిందని ఎంఈవోను పలువురు సభ్యులు ప్రశ్నించారు. వివరాలు తమ పరిధిలో ఉండవని ఆయన సమాధానం ఇవ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. బైక్‌లపై తీసుకు వచ్చి మరీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ము తున్నా ఎందుకు కేసులు పెట్టడం లేదని ఎక్సైజ్ శాఖ నుంచి వచ్చిన అధికారిని పలువు రు సభ్యులు ప్రశ్నించారు. మునగపాక రిక్షా స్టాండ్ జంక్షన్ నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన బ్రిడ్జి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నా అధికారులు పట్టించుకో వడం లేదని ఎంపీటీసీ సభ్యుడు సూరిశెట్టి రమణ వాపోయారు. కనీసం హెచ్చ రిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ఇది ఎవరి పరిధిలోకి వస్తుందని ఆయన ప్రశ్నించినా ఎటు వంటి సమాధానం రాలేదు. దీంతో సభా మర్యాదలు పాటించని అధికారులకు మెమో ఇవ్వాలని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామిసత్యనారాయణ సూచించారు. ప్రజా సమస్యలను వినడానికి అధికారులు లేకపోతే ప్రజా ప్రతినిధులుగా ఏంచేయాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. రబీలో ధాన్యం కొనుగోలు చేయాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ అధికారిణి జ్యోత్స్నకుమారి, పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎస్.విమలగిరి, పంచాయతీరాజ్ జేఈ ఎం.ఎస్.గులాబ్ తదితరులు వారి శాఖల పరిధిలో జరిగిన, జరుగుతున్న పనుల గురించి వివరించారు. గ్రామాల్లో నెల కొన్న సమస్యలపై మరికొంత మంది సభ్యులు ప్రశ్నలను సంధించారు. ఈ స మావేశంలో ఎంపీటీసీలు మద్దాల వీరునాయుడు, కాండ్రేగుల వెంకటలక్ష్మి, పాలి పిని శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కాండ్రేగుల నూకరాజు, చదరం నాయుడు, బొడ్డేడ శ్రీను, దిమ్మల అప్పారావు, సుందరపు నీలకంఠస్వామిలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

'కూటమి పాలనలో అర్హులందరికీ న్యాయం'


16వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ఎలమంచిలి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నట్టు టీడీపీ జిల్లా ఉపాధ్య క్షుడు కొలుకులూరి విజయ్‌బాబు, ఐటీడీపీ ఇన్‌చార్జ్ రాజాన వెంకునా యుడు అన్నారు. బుధవారం పురుషోత్తపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథ కాల గురించి వివరించారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నట్టు చెప్పారు. అనంతరం గ్రామంలో సమ స్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు రెడ్డి నానాజీ, స్కూల్ కమిటీ చైర్మన్ నూకరాజు, పెద్ద సంఖ్యలో కార్యక ర్తలు పాల్గొన్నారు. ఇదిలావుంటే, మునిసిపాలిటీలోని 16వ వార్డులో టీడీపీ జిల్లా కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కరణం రవికుమార్, వార్డు టీడీపీ సెక్రటరీ బీముని సత్యనాయణ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఏడాది కూట మి పానలో విజయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ శానాపతి రాజామహేష్, దాడి రమేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగపాక : కూటమి ప్రభుత్వం విలువలకు ప్రాధాన్యం ఇస్తూ పాలన అందిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. మండలంలో గొల్లలపాలెం గ్రామంలో బుధవారం సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాధిం చిన విజయాలను వివరించిన అనంతరం ప్రభుత్వ పథకాల కరపత్రా లను పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యాదవ, గవర, మాదిగ కార్పొరే షన్ల డైరెక్టర్లు రంగనాయకులు, భీమరశెట్టి శ్రీనివాసరావు, డొక్కా నాగ భూషణం, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మొల్లి అప్పలరాజు, మళ్ల శేషు తదితరులు పాల్గొన్నారు.


మునగపాక మండలం గొల్లలపాలెంలో...

'టీడీపీతోనే సుపరిపాలన సాధ్యం'


కె.వెంటాపురంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందిస్తున్న నాయకులు

కోటవురట్ల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుపరిపాలన అందించగలి గేది టీడీపీ ఒక్కటేనని ఆ పార్టీ నాయకులు పెట్ల లింగంనాయుడు, జానకి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కె.వెంకటాపురం గ్రామంలో బుధవారం టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వం అమలుచేసిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వివరించారు. అలాగే కరప త్రాలు అందజేసి సూపర్‌సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా సామాజిక పింఛన్ల పెంపుదల, తల్లికి వందనం కార్యక్రమాలు అమలుచేసినట్టు తెలిపారు. ఉచిత గ్యాస్ పంపిణీ చేపట్టామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎలమంచిలి ప్రకాశ్, తెలుగుయువత మండల అధ్యక్షుడు తిరుమలరావు, పీఏసీఎస్ డైరెక్టర్ సుంకర్ బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

జనసేన శ్రేణుల ర్యాలీ



పాయకరావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు

పాయకరావుపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విజయం సాధించాలని కోరుతూ బుధవారం జనసేన నాయకులు ర్యాలీ నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ వంద శాతం విజయం సాధించిన స్థాయిలోనే, హరిహర వీరమల్లు సినిమా కూడా వంద శాతం విజయం సాధించడం ఖాయమన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి శ్రీలక్ష్మి థియేటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో జనసేన పార్టీ యూత్ నాయకుడు గెడ్డం చైతన్య, నాయకులు పల్లి దుర్గారావు, జగ్గన్నదొర, యగదాసు నానాజీ, వెలగా సుధాకర్, సింగంపల్లి శ్రీను, ఆచంట దొర, ఎస్.పద్మావతి, నల్లల రత్నాజీ, కట్టా నర్సయ్య, శ్యామ్, కిశోర్, కర్రి బాబూరావు, గణేశ్, నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదు

నక్కపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని నాలుగు మండ లాల్లో పనిచేస్తున్న అధికారులు సమాచార హక్కు చట్టంపై చిన్నచూప చూ స్తున్నారని, సకాలంలో సమాచారం కూడా ఇవ్వడం లేదని టీం ఫర్ ఆర్‌టీఐ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ పోలినాటి వీరబబు ఆరోపించారు. దర ఖాస్తుదారుడు ఏదైనా సమాచారం కోసం దరఖాస్తు చేస్తే 30 రోజుల్లో ఇవ్వవ ల్సిన సమాచారాన్ని రెండు నెలలు గడచినా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 19(1) ప్రకారం మొదటి అప్పిలేట్ అధికారి నర్సీపట్నం ఆర్డీవోకు దరఖాస్తు చేసినా, అక్కడ కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొందరు అధికారులకు ఆర్‌టీఐపై అవగాహన కల్పించాలని కోరారు.

కారిడార్ నిర్వాసిత రైతుల వినూత్న నిరసన

» కంచాలపై గరిటెలతో మోత మోగిస్తూ నినాదాలు


గరిటెలతో కంచాలను మోగిస్తున్న నిర్వాసిత రైతులు

నక్కపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పల్లె వాతావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కల్గించే బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటుకు సంబంధించి వచ్చే నెల 6వ తేదీన జరపాల్సిన ప్రజాభిప్రా యసేకరణను రద్దుచేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి మూలపర్ర, పాటిమీద, తుమ్మలపేట, తమ్మయ్యపేట గ్రామాలకు చెందిన నిర్వాసిత రైతులంతా కంచాలపై గరిటెలను మోగించి వినూత్నంగా నిర సన తెలిపారు. వారికి వీసం రామకృష్ణ, రైతు సంఘాల ప్రతినిధులు ఎం.అప్పలరాజు, సూరకాసుల గోవింద్, తళ్లా భార్గవ్, రావి అప్పారావు త దితరులు సంఘీభావం ప్రకటించారు. రాత్రి 7-30 గంటల 9 గంటల వర కూ ఈ గ్రామాలకు వెళ్లి నిరసన తెలియజేశారు. ప్రజలు వద్దని మొర పెట్టుకుంటున్న పరిశ్రమలను ఏర్పాటు చేయడం మంచిది కాదని ఈ సందర్భంగా వీసం అన్నారు. నిర్వాసిత రైతులందరికీ న్యాయమైన ప్యాకేజీ ఇవ్వాలని అంతవరకూ పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా ఈశ్వరరావు


దాడిశెట్టి ఈశ్వరరావు

నక్కపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా కమిటీలో నక్కపల్లి మండ లానికి ప్రాధాన్యత కల్పించారు. జిల్లా కార్యదర్శిగా చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన దాడిశెట్టి ఈశ్వరరావును, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కోసూరి శ్రీనివాస రావును నియమించినట్టు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకల పాటి రవిరాజు బుధవారం విలేకర్లకు చెప్పారు. ఈ మేరకు నక్కపల్లి పార్టీ కార్యాలయంలో బీజేపీ మం డల అధ్యక్షుడు పోలినాటి నానాజీ, రవిరాజు, కొల్నాటి శివ తదిత రులు ఈశ్వరరావు, కోసూరి శ్రీనును ఘనంగా సత్కరించారు. జిల్లాలో బీజేపీ పటిష్టతకు కృషి చేస్తామని, తమకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని చెప్పారు.

ఎంఈవో గాంధీ బదిలీ

పాయకరావుపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల విద్యా శాఖాధికారి బదిలీ అయ్యారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట ఎంఈవో కేఎస్.గాంధీని జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి డిప్యుటేషన్‌పై బదిలీ చేసినట్టు డీఈవో అప్పారావు తెలిపారు. ఎనిమిదేళ్ల పాటు పాయకరావుపేట ఎంఈవోగా పనిచేసిన గాంధీ, అంతకుముందు ఒకదఫా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా కూడా పనిచేశారు.

స్నేహితుడికి పూర్వ విద్యార్థుల బాసట

ఎస్.రాయవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రమాదానికి గురై అనారోగ్యంతో ఇబ్బందుల్లో ఉన్న ఓ పూర్వ విద్యార్థికి తన తోటి విద్యార్థులు బాసటగా నిలిచి స్నేహభావాన్ని చాటుకున్నారు. ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1994-95 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన కర్రివానిపాలెం గ్రామంలోని కోసూరు ఎల్లారావు అనే వ్యక్తి ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తన స్నేహితుడు అనారోగ్యానికి గురైనట్టు విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం కర్రివానిపాలెం గ్రామానికి వెళ్లి క్షతగాత్రుడైన పూర్వ విద్యార్థి ఎల్లారావును పరామర్శించడమే కాకుండా పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న మైత్రి ఫౌండేషన్ ద్వారా క్షతగాత్రుడికి రూ.25 వేలు ఆర్థిక సహాయంగా అందజేసి స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి.లక్ష్మణరావు, ఎస్.జోగురాజు, జి.గోపాలకృష్ణ, కె.రామకృష్ణ, రామకృష్ణ, సురేష్‌కుమార్, రాజా, సతీష్, అప్పారావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లార్వా నియంత్రణకు చర్యలు


ఇంటింటా తిరిగి సూచనలిస్తున్న ఎంపీడీవో, ఈవోఆర్‌డీ

నక్కపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అంటువ్యాధులు, దోమలు ప్రబల కుండా లార్వా నియంత్రణకు అవసరమైన స్ప్రేయింగ్ చేయాలని ఎంపీడీవో డి.సీతా రామరాజు ఆదేశించారు. మండలంలోని గుల్లిపాడు, రమణయ్యపేట, రేబాక గ్రామాల్లో ఈవోపీఆర్‌డీ చలపతిరావుతో కలిసి బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్ప్రేయింగ్ పనులను పరిశీలించారు. ఇంటింటికీ తిరిగి పరిసరాలను పరి శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. ఇళ్ల వద్ద రోజులు తరబడి నీరు నిల్వలే కుండా నీటి తొట్టెలను వారానికి ఒకసారి డ్రైడే గా పాటించి ఆరబెట్టాలని చెప్పారు. రుబ్బురోళ్లు, వాడిన కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ వుంటే తద్వారా దోమల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. అనంతరం గుల్లిపాడు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. వారి వెంట సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, సెక్రటరీ సత్యనారాయణ ఉన్నారు.

అర్హులైన పేద కుంటుంబాలను గుర్తించాలి

నర్సీపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి బంగారుకుటుంబం జాబితాలో చేర్చాలని 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మా వతి అన్నారు. పాత మున్సిపల్ కార్యాలయంలోని సచివాయం వద్ద పీ4 సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుంటుంబాలను బంగారు కుటుంబాలుగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశమన్నారు. అర్హులైన పేదకుంబాలు జాబితాలో లేకపోతే చేర్చాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. బంగారు కుటుంబాల పట్ల బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

చోడవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఐవీ.సత్యవతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యాపకుడు రాధా కృష్ణ సమాచార హక్కు చట్టం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సమన్వయకర్త నారాయణమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవోలు రత్నభారతి, బిచ్చమ్మ, మాల్యాద్రి పాల్గొన్నారు.

నారుమడి యాజమాన్యం కీలకం

పాయకరావుపేట రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వరి సాగులో నారుమడి యాజమాన్యం కీలకమని ఏవో ఆది నారాయణ అన్నారు. మండలంలోని గోపాలపట్నం, మంగ వరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు తీసుకునే సరైన యాజమాన్య పద్ధతులు దిగుబడిని ప్రభావితం చేస్తాయన్నారు. జింకు లోపం నివారణకు లీటరు నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ కలిపి పిచికారీ చేయాలన్నారు. నారు ముదరక ముందే నాట్లు వేయాల న్నారు. ఈ సమయంలో ఆశించే తామర పురుగుల నివా రణకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నీరు పాపారావు, వ్యవసాయ సిబ్బంది రమ్య, రైతులు పాల్గొన్నారు.

పెట్టుగొళ్లపల్లిలో పొలం పిలుస్తోంది..

ఎస్.రాయవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలం లోని పెట్టుగొళ్లపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలు స్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలమంచిలి ఏడీఏ జాహ్నవి, ఏవో సౌజన్య, జిల్లా వనరుల కేంద్రం ఏవో విజేత, కొక్కిరాపల్లి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శిరీష తదితరులు గ్రామంలోని పలు నారుమడులను పరిశీలించారు. అనం తరం రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అంతేకాకుండా సేంద్రియ ఎరువులను ఉపయోగించి ఏ విధంగా నారు మడులు వేసుకోవాలి, విత్తన శుద్దితో పాటు ఆరోగ్యవంతమైన ఆకు పెంచడానికి తీసుకోఆల్సిన జాగ్ర త్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ సచివాలయ వ్యవ సాయ సహాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఎస్.రాయవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం వివిధ సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుం దని ఈపీడీసీఎల్ ఏఈ గోపి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కోనవానిపాలెం, పెదగుమ్ములూరు, కొరుప్రోలు గ్రామాలతో పాటు నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం గ్రామంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, అడ్డరోడ్డు తిమ్మాపురంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, కొరుప్రోలు కాయర్ పరిశ్ర మలు, చినఉప్పలం ఆక్వా సర్వీసులు, గెడ్డపాలెం వాటర్ ప్లాంట్‌తో పాటు అడ్డరోడ్డు తిమ్మాపురం, లక్ష్మీపతిరాజుపేట, గుడివాడ, వాతాడ, పెదఉప్పలం, రేవుపోలవరం, గుర్రాజు పేట గ్రామాల్లో 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. ఈ అంతరాయాన్ని వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరిం చాలని ఏఈ కోరారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

» ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

ఎస్.రాయవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలం లోని వేమగిరి గ్రామ శివారులో పేకాట శిబిరంపై బుధవారం దాడులు నిర్వహించి ఐదుగుర్ని అరెస్టు చేసినట్టు ఎస్ఐ విభీషణరావు తెలిపారు. వేమగిరిలో పేకాట ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు సిబ్బం దితో పాటు ఆ ప్రదేశానికి వెళ్లి మాటువేసి దాడి చేయడం జరిగిందన్నారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఐదుగురిపై కేసు నమోదు చేశామని, వారి నుంచి రూ.2600 నగదును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నగదును సీజ్ చేసినట్టు ఎస్ఐ చెప్పారు.

డ్రైనేజీలో పసికందు మృతదేహం

- స్థానికులు గుర్తించి పోలీసు, ఐసీడీఎస్ శాఖలకు సమాచారం
- శిశువు మృతదేహం అనకాపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలింపు



పసికందు మృతదేహాన్ని తరలిస్తున్న దృశ్యం

కశింకోట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కశింకోట పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మురుగు కాలువలో పసికందు మృత దేహం బుధవారం లభ్యమైంది. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి సీఐ అల్లు స్వామినాయుడుకు, ఐసీడీఎస్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో సీఐ సంఘటనా స్థలానికి చేరుకొని పసికందు మృతదేహం ఇక్కడకు ఎలా వచ్చిందనే దానిపై స్థానికులు, సీసీ ఫుటేజీ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. కాగా అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను పిలిపించి ఈ శిశువు ఎవరిదనే అంశాలపై ఆరా తీశారు. తాజాగా గర్భిణులు ఈ ప్రాంతంలో ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిశువు మృతదేహాన్ని అట్టపెట్టెలో ఉంచి అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. కాగా శిశువు మృతదేహం కాలువలో పడేశారన్న వార్త తెలుసుకున్న స్థానికులు చూసి కలత చెందారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండండి : జడ్సీ



నిదానందొడ్డిలో మహిళలతో మాట్లాడుతున్న జడ్సీ చక్రవర్తి

అనకాపల్లి టౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి అన్నారు. గవరపాలెం నిదానందొడ్డి ప్రాంతంలో బుధవారం ఉదయం ఆయన విస్తృతంగా పర్యటించారు. వర్షాకాలం కావడంతో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత పాటించాలని మహిళలకు సూచించారు. జీవీఎంసీ వాహనాలు వచ్చేటప్పుడు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సిబ్బందికి అందజేయాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని స్పష్టం చేశారు. అవసరం మేరకు గుడ్డ సంచులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రధానంగా ఇళ్లలోని కుండీలు, నీళ్ల తొట్టెలు తదితరాల వద్ద నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఉత్పత్తయ్యే ప్రమాదం ఉందన్నారు. అనంతరం మలేరియా విభాగం సిబ్బందితో దగ్గరుండి డ్రైనేజీలను పరిశుభ్రంగా చేయించి ఫినాయిల్ జల్లించారు. అనంతరం దాడి భోగలింగం నాయుడు వీధిలో రోడ్డుపైనే కూరగాయల అమ్మకాలు సాగించడాన్ని పరిశీలించారు. రోడ్లపై పెట్టి కూరగాయలు విక్రయిస్తే ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని అందువల్ల ఇంటి లోపల కూరగాయల అమ్మకాలు సాగించాలని చిల్లర వర్తకులకు జడ్సీ సూచించారు. ఆయన వెంట శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావుకు సత్కారం



పరమేశ్వరరావును సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

కశింకోట, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ద్వారపురెడ్డి పరమేశ్వరరావును టీడీపీ మండల నాయకులు బుధవారం సత్కరించారు.పరమేశ్వరరావు నివాసానికి వెళ్లి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొంతిన చిరంజీవి, ఉప్పులూరు అప్పలనాయుడు, జెర్రిపోతుల నూకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'పోరాట యోధురాలు కెప్టెన్ లక్ష్మీ సెహగల్'

పరవాడ/కశింకోట, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో ప్రముఖ సంఘ సేవకురాలు, రాజ్యసభ సభ్యురాలు కెప్టెన్ లక్ష్మీసెహగల్ వర్ధంతిని బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు బంగారం, అన్నపూర్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. విదేశీ వస్తు బహిష్కరణ, మద్యపాన నిషేధం తదితర పోరాటాల్లో తనదైన పాత్ర పోషించిన ధీరవనిత సెహగల్ అని వారు కీర్తించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మంగమ్మ, లక్ష్మి, సరోజిని, అరుణ, వరలక్ష్మి, అబద్ధం తదితరులు పాల్గొన్నారు. అలాగే, కశింకోటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.డి.వరలక్ష్మి సెహగల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. బి.సూరలక్ష్మి, ఎ.సత్యవతి, అచ్చియ్యమ్మ, డి.నాగమణి, నూకాలమ్మ, పూర్ణ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్‌టీఐ ద్వారా సమాచారం'



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

అనకాపల్లి టౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన సమాచారాన్ని ఆర్‌టీఐ ద్వారా పొందవచ్చునని ఆర్‌టీఐ యాక్టు రిసోర్స్ పర్సన్ కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం జిల్లా అధికారి కార్యాలయంలో బుధవారం చట్టంపై జరిగిన శిక్షణ శిబిరంలో మాట్లాడారు. దరఖాస్తుదారులకు అధికార యంత్రాంగం నిర్దేశిత గడువులోగా సమాచారాన్ని అందజేయాలన్నారు. ఒకవేళ అలా సాధ్యం కాకుంటే అందుకు గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ చట్టం అమలు పట్ల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. సూక్ష్మ నీటి సాగు పథకం జిల్లా అధికారిణి జీవీ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూక్ష్మ నీటి సాగు పథకం ఏరియా అధికారులు, కార్యాలయ ప్రతినిధులు, వివిధ సంస్థల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బీఎంఎస్ వ్యవస్థాపక దినోత్సవం

పరవాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 71వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సింహాద్రి ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో మెయిన్‌గేటు వద్ద బుధవారం నిర్వహించారు. తొలుత జిల్లా కన్వీనర్ బొట్టా రమణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన కార్మికశక్తి నిర్మాణం చేయడానికి బీఎంఎస్ ఆవిర్భవించిందన్నారు. కార్మికుల చేత కార్మికులే నడుపుకుంటున్న ఏకైక కార్మిక సంఘంగా పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.నాగభూషణరావు, కె.వాసు, టి.శ్రీను, వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఛ్ఛ..ఆరేళ్లుగా.. అతీగతీ లేదు

- అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనాల నిర్మాణం
- గత టీడీపీ హయాంలో 2017 నుంచి 2019 వరకు ఎనభై శాతం పనులు పూర్తి
- ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ తీవ్ర నిర్లక్ష్యం
- పలుచోట్ల పరాయి పంచన నిర్వహణతో విద్యార్థులు, సిబ్బందికి ఇబ్బందులు

పరవాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఆరేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఫలితంగా పలుచోట్ల ఈ కేంద్రాలను ప్రైవేటు భవనాల్లో అద్దె చెల్లిస్తూ నిర్వహణ చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలివి. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలు నిర్మించేందుకు సంకల్పించింది. ఇందులో భాగంగా నాటి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఒకొక్క భవనానికి రూ.10 లక్షలు చొప్పున నిధులు కేటాయించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.ఐదు లక్షలు, ఎస్‌డీపీ నిధులు రూ. 2.5 లక్షలు, ఐసీడీఎస్ నిధులు రూ.రెండు లక్షలు, గ్రామ పంచాయతీల నుంచి రూ. 50వేలు నిధులు కలిపి మొత్తం రూ. పది లక్షలతో భవనాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. 2019 ఏప్రిల్ నాటికి భవనాల నిర్మాణం 80 శాతం పూర్తయ్యాయి. కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లింపులు అంతంత మాత్రంగానే జరగడంతో వారు నిర్మాణ పనులను నిలుపుదల చేశారు. ఇంతలో వైసీపీ అధికారంలోకి రావడంతో సదరు పాలకులు అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో భవనాల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకపోవడంతో భవనాల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయాయి. రావాడ పంచాయతీ పరిధి రేఖవానిపాలెం, గొల్లగుంట, మోటూరివానిపాలెం, భరణికం పంచాయతీ పరిధి కట్టవానిపాలెం, అలాగే గొర్లివానిపాలెం, పెదముషిడివాడ, పచ్చికోరువానిపాలెం, మామిడివానిపాలెం, నక్కవానిపాలెం, నాయుడుపాలెం పంచాయతీ పరిధి కోరంగివానిపాలెం, మెట్టపాలెం, పాత రాజన్నపాలెం, వాడచీపురుపల్లి పంచాయతీ పరిధి వెంకటాపురం, పోలిరెడ్డిపాలెం, గొల్లలపాలెం, విస్సన్నపేట మొత్తం 16 గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది.



రేఖవానిపాలెం, గొల్లగుంటలలో అసంపూర్తిగా దర్శనమిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు



అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తి కాకపోవడంతో పలుచోట్ల అద్దె భవనాల్లో కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. ఈ కారణంగా ఇటు నిర్వాహకులు, అటు పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అద్దె భవనాల్లో పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడంతో అవస్థలు నడుమ కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వమైనా స్పందించి అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అంతఆ కోరుతున్నారు.

'నాలుగు కేంద్రాల పూర్తికి ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు'

మండల పరిధిలోని అసంపూర్తిగా ఉన్న 16 అంగన్‌వాడీ కేంద్రాల్లో నాలుగు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.18.86 లక్షలు మంజూరైనట్టు మండల ఇంజనీర్ కె.స్వాతి తెలిపారు. వీటిలో రావాడ పంచాయతీ పరిధి గొల్లగుంట, మోటూరువానిపాలెం, నాయుడుపాలెం పంచాయతీ కోరంగివానిపాలెం, వాడచీపురుపల్లి పంచాయతీ వెంకటాపురం అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈనిర్మాణ పనులు తొందరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ నిధులు చాలకపోతే పంచాయతీల నుంచి నిధులు సేకరిస్తామన్నారు. మిగతా 12 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని వివరించారు.

మైనింగ్ ప్రభావిత గ్రామాల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు

- ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

కొత్తూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలంలోని పదకొండు మైనింగ్ ప్రభావిత గ్రామాల్లో అనారోగ్యానికి గురైన వారికి ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మూడో రోజైన బుధవారం సుందరయ్యపేట పంచాయతీ మొండిపాలెం, కుంచంగి, రొంగలివానిపాలెం గ్రామాల్లో కిడ్నీ సంబంధిత సమస్యలపై స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆయా పరీక్ష కేంద్రాలను సందర్శించారు. గ్రామాల్లో ఉన్న వారందరికీ శీరం క్రియేట్నం టెస్టులు జరిపించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి మెరుగైన వైద్యం అందించనున్నట్టు చెప్పారు. ఇక్కడ ప్రజలు తాగే నీటిని పరీక్షలకు పం పించి సమస్య తెలుసుకొని ప్రజలందరికీ శుద్ధి చేసిన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే, మండలంలోని 11 గ్రామాల్లోని పాఠశాలల్లోనూ ఈ ప్లాంట్ల ద్వారా తాగునీటిని అందిస్తామని వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి హైమావతి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, కూటమి నాయకులు పల్లెల నాగేశ్వరరావు, రొంగలి సూరిబాబు, పోలిన సూర్యజగ్గారావు, బుద్ద చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



మొండిపాలెంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

'హరిహర వీరమల్లు' విజయానికి బైక్ ర్యాలీ



సబ్బవరంలో అభిమానులతో కలిసి బైక్ ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల



అనకాపల్లిలో అభిమానులు, పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న రాంకీ

సబ్బవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఉప ముఖ్యమంత్రి, సినీనటుడు పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' చిత్రం భారీ విజ యం సాధించాలని ఆకాంక్షిస్తూ బుధవారం సబ్బవరం, అనకాపల్లిలలో జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు ర్యాలీలు నిర్వహించారు. సబ్బవరంలోని అసకపల్లి జంక్షన్ నుంచి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా కాల్చుతూ బ్యాక్ ర్యాలీ జరిపారు. చిన్నయ్యపాలెం మీదగా పెందుర్తి వరకూ సాగిన ఈ ర్యాలీలో ఇందలి రమణ, కర్రి కనకరాజు, బోకం స్వామినాయుడు, బైలపూడి దేముడుబాబు, కొటాన వెంక టరమణ, బంతికోళ్ల పద్మ, గొర్లి కుమార్, గండి దుర్గాప్రసాద్, శేఖర్, జెట్టి ప్రసాద్, పల్ల రమణ, సింగంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణంలో...

అనకాపల్లి టౌన్ : పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విజయాన్ని కోరుతూ జనసేన నాయకులు అనకాపల్లి పట్టణంలో బుధవారం రాత్రి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తొలుత ర్యాలీని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) ప్రారంభించారు. రింగు రోడ్డులోని జనసేన కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నెహ్రూచౌక్ మీదుగా సినిమా ప్రత్యేక ఆటగా ప్రదర్శిస్తున్న రామచంద్ర థియేటర్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మెగా అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే, ఉదయం రేబాక గ్రామంలో గల పోలిపల్లెమ్మ గుడి వద్ద జనసేన నాయకుడు గొంతిన శివశంకర్ ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి పూజలు జరిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరణం నాయుడు, మంత్రి కాసుల నాయుడు, జనసేన నాయకులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన అధికారులు

- ఆహారం నాణ్యతలో విద్యార్థుల ఆరోపణలపై ఆరా

కశింకోట, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి వెనుకబడిన బాలుర వసతి గృహాన్ని ఫుడ్ సేఫ్టీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. 'కశింకోట బీసీ హాస్టల్‌లో నాణ్యతలేని ఆహారం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సతీష్‌కుమార్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బి.గోపీనాథ్ తదితరులు వంట గదిలో ఆహారం తయారీ విధానాన్ని, నిత్యావసర సరకులను తనిఖీ చేశారు. విద్యార్థులను నేరుగా వంటకాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీనిపై వారు మాట్లాడుతూ ఒక్కోసారి బాగుంటుందని, కొన్ని సందర్భాల్లో అన్నం, పులిహోర ముద్దయిపోయి తినడానికి ఇబ్బందికరంగా ఉంటుందని అధికారులకు వివరించారు. ఎప్పటికప్పుడు వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకొని ఆహారాన్ని రుచికరంగా, నాణ్యతతో విద్యార్థులకు వడ్డించాలని సిబ్బందికి అధికారులు సూచించారు. ఆహార నమూనాలను సేకరించి గుంటూరు రీజనల్ లేబొరేటరీ పంపించామని వారు తెలిపారు.



బీసీ హాస్టల్‌లో భోజనాన్ని రుచి చూస్తున్న అధికారి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

పరవాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని పరవాడ డీఎస్పీ వి.విష్ణుస్వరూప్ సూచించారు. మండలంలోని సాలాపువానిపాలెం గ్రామంలో బుధవారం రాత్రి సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు భద్రత తదితరాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. మహిళలు తప్పనిసరిగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవాలని సూచించారు. డ్రగ్స్‌కు సం బంధించిన సమాచారం ఉంటే 1972నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కంట పడితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగతనాలు, గంజాయి విక్రయాలకు దూరంగా ఉండాలని కోరారు. ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా గుర్తింపు పత్రాలను తీసుకోవాలన్నారు. ఈ సదస్సులో సీఐ మల్లికార్జునరావు, మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు, సాలాపు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ప్రీమియం చెల్లింపునకు కలెక్టర్ సుముఖం

తుమ్మపాల, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : జర్నలిస్టుల హెల్త్ కార్డుల ప్రీమియాన్ని సీఎస్ఆర్ నిధుల నుంచి చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఈశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హెల్త్ కార్డుల రెన్యువల్, ప్రీమియం చెల్లింపు అంశాలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. గత కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి కూడా సీఎస్ఆర్ నిధుల నుంచి చెల్లింపులు జరిపి తమకు సహకారం అందించారని వివరించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాల్సిందిగా విన్నవించారు. దీనిపై కలెక్టర్ విజయకృష్ణన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్, ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, యూనియన్ నాయకులు బి.కొండలరావు, పి.నాగ, శేఖర్, గణేష్, గంటా శ్రీను, షణ్ముఖ్, అమీద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

అనకాపల్లి టౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఈపీడీసీఎల్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. నిర్వహణ పనుల్లో భాగంగా సంతబయలు నుంచి నూకాంబిక ఆలయ ముఖద్వారం, గ్రీన్ హిల్స్ ఏరియా, రవిరేస్ పెట్రోల్ బంక్ ఏరియా, డైట్ కళాశాల ఎదుట ఆవఖండం ఏరియా, గౌరీ కాలనీ, వన్ వే డౌన్ ప్రాంతం, కస్పావీధి, బండిగాడి వీధి, ఎన్టీఆర్ ఆస్పత్రి ఏరియా, కూరగాయల మార్కెట్ ఏరియా, చిన నాలుగురోడ్ల జంక్షన్ నుంచి మల్లిమణుగులవారి వీధి జంక్షన్ వరకు, ఫూల్‌బాగ్ ఏరియా, రఘురాం కాలనీ, చింతావారి వీధి, వేగివీధి ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిచిపోనుందన్నారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

29న మండల సర్వసభ్య సమావేశం

పరవాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బి.రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పైలా వెంకట పద్మలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు విధిగా హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సబ్బవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక అక్షరాస్యతపై అంతా అవగాహన కలిగి ఉండాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి.రాజశేఖర్ అన్నారు. ఇక్కడి డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటైన సదస్సులో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులు, నగదు రహిత లావాదేవీల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు ఎస్.హరి, ఎస్.బాలకృష్ణ, ట్రైనర్లు ఎన్.గణేశ్, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌కు వార్డెన్‌ను నియమించాలని కార్పొరేటర్ వినతి

లంకెలపాలెం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి బీసీ వెల్ఫేర్ హాస్టల్‌కు వార్డెన్‌ను నియమించాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితను జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమెను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్థానికంగా ఇక్కడి హాస్టల్‌లో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. నెల రోజుల కిందట ఇక్కడ పనిచేసిన వార్డెన్ ఉద్యోగ విరమణ చేశారన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో హాస్టల్‌కు వార్డెన్‌ను కేటాయించకపోవడంతో పర్యవేక్షణ లోపించిందని వివరించారు. ఈ కారణంగా విద్యుర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. తక్షణమే హాస్టల్‌కు వార్డెన్ నియమించాలని విన్నవించారు.

శాకంబరిగా బోడకొండమ్మ



కూరగాయల అలంకరణలో బోడకొండమ్మ

గూడెంకొత్తవీధి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని బోడకొండమ్మ శాకంబరిదేవిగా బుధవారం దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం ముగుస్తుండడంతో భక్తులు అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. అమ్మవారికి సమరసత సేవా ఫౌండేషన్ భక్తులు సారె నుసమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మహిళా కన్వీనర్ కొక్కుల లావణ్య గీత, జిల్లా బాలవికాస్ కోహూరు లక్ష్మణరావు, మండల మహిళా కన్వీనర్ గెమ్మెల నర్సమ్మ, ధర్మ ప్రచారక్ వీరాస్వామి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

వృద్ధుడి శ్రమదానం



లంబసింగి ఘాట్‌లో జంగిల్ తొలగిస్తున్న వృద్ధుడు సన్యాసిరావు

గూడెంకొత్తవీధి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జర్రెల ఘాట్ రోడ్డులో ఇరువైపులా జంగిల్ (పిచ్చిమొక్కలు) పెరిగిపోవడం వల్ల రహదారి ఇరుకుగా మారింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహనచోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన వంచుల పంచాయతీ కొత్తపాలెం గ్రామానికి చెందిన ఆరు పదుల వయస్సు కలిగిన ఊలం సన్యాసిరావు బుధవారం శ్రమదానంతో జర్రెల ఘాట్ మలుపుల వద్ద రహదారికి ఇరువైపులా తుప్పలను తొలగించారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతవాసులు సన్యాసిరావుని అభినందనందించారు.

ఏదయా.. మీ దయ మా మీద లేదు..

» చింతపాకలో పాఠశాల భవనం మరమ్మతుకు విద్యార్థులు మొర



శిథిల పాఠశాల భవనం ఎదుట చిన్నారుల వేడుకోలు

అనంతగిరి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పినకోట పంచాయతీ చింతపాక గ్రామంలోని జీపీఎస్ పాఠశాలలో భవనానికి మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు అధికారులు, పాలకులను అభ్యర్థిస్తున్నారు. వేలగలపాడు, ఆరమానుగరువు, చింతపాక మూడు గ్రామాలకు చెందిన 23 మంది విద్యార్థులు చింతపాక పాఠశాలలో చదువుతున్నారు. వర్షాలకు ఈ పాఠశాల భవనం శ్లాబ్ నుంచి నీరులీకై విద్యార్థులు కనీసం కూర్చుని చదుకునేందుకు వీలులేకుండాపోయింది. అలాగే, శ్లాబ్ నుంచి పెచ్చులు సైతం ఊడిపడుతున్నాయి. ఇలాంటి ప్రమాదకర పరిస్థితిలో చదువులు సాగిస్తున్నామని దయుంచి నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని లేదా, మరమ్మతులైనా చేపట్టాలని సీపీఎం నాయకుడు డి. వెంకన్న, తల్లిదండ్రులు తదితరులు కోరుతున్నారు.

'రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి'

జి.మాడుగుల, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక తహసీల్దార్ జి. రాజ్‌కుమార్‌ని మండల సర్పంచుల సంఘం నాయకులు కోరారు. ఇటీవల ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం సర్పంచులు కలిసి ఆయనను సన్మానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నేతలు ఐ. హనుమంతరావు, కె.రామకృష్ణ, కె.రాంబాబు, ఎస్.కొండబాబు, ఎం.గంగరాజు, జి.కొండబాబు, కె.సింహాచలం పాల్గొన్నారు.

నేడు హైడ్రో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా బహిరంగ సభ



హైడ్రో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న సీపీఎం నేతలు, గిరిజనులు

అనంతగిరి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదకోట పంచాయతీ రేగులపాలెం వద్ద గురువారం హైడ్రోపవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న తెలిపారు. బుధవారం ఆయా గ్రామాల గిరిజనులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేసి, ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం తదితరులు పాల్గొంటారన్నారు.



అరకులోయ మండల అధ్యక్షుడిని అభినందిస్తున్న పరిశీలకుడు శివరామకృష్ణ



అనంతగిరిలో నూతనంగా గ్రామ కమిటీ

టీడీపీ మండల కార్యవర్గాలు ఏకగ్రీవం

» అరకులోయ మండల అధ్యక్షుడిగా మహాదేవ్

అరకులోయ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా పద్మాపురం మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు లకోయ్ మహాదేవ్ ఎన్నికయ్యారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు శివరామకృష్ణ, సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు చిరంజీవి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక విరిసార్పు ఫంక్షన్‌హాల్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల పార్టీ అధ్యక్షుడిగా మహాదేవ్, ప్రధాన కార్యదర్శిగా పాంగి రాజు, ఉపాధ్యక్షుడిగా కూన రమేశ్, కార్యదర్శులుగా శెట్టి రాజు, ఎల్‌బీ భీమరాజు, అభిమన్యు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పాంగి రా జు, కిల్లో నాగరాజు, జి. మోహనరావు, కోశాధికారిగా దీసరి అర్జున్‌లను ఏక గ్రీ వంగా ఎన్నుకున్నారు. విజయనగరం ఆర్టీసీ జోన్ చైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దొన్నుదొర, పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, పార్టీనేతలు వా రికి అభినందనలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు.

ఎగువశోభ, అనంతగిరి గ్రామ కమిటీలు...

అనంతగిరి: మండలంలోని ఎగువశోభ టీడీపీ గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది.గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మట్టం శ్యామ్, ప్రధాన కార్యదర్శి గెమ్మెల రమేశ్, ఉపాధ్యక్షుడిగా సి.ధర్మన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే, అనంతగిరి నుంచి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సోమెల భీమన్న, ప్రధాన కార్యదర్శిగా పాంగి అర్జున్, ఉపాధ్యక్షుడిగా ఎస్.కొండలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు డి.వెంకటరమణ మండల కేంద్రంలో హరిత రిసార్ట్స్ వద్ద ప్రమాణ స్వీకారం చేయించారు.



డుంబ్రిగుడలో ర్యాలీగా వెళ్తున్న, పరిశీలకుడు నూతన కమిటీ ప్రతినిధులు

డుంబ్రిగుడ మండల అధ్యక్షుడిగా ఆనందరావు

డుంబ్రిగుడ: టీడీపీ మండల అధ్యక్షుడిగా కిల్లో ఆనందరావు ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికలను అరకు నియోజకవర్గ పరిశీలకుడు శివరామకృష్ణ, ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర ఎన్నిక నిర్వహించారు. కిల్లో ఆనందరావు ఏకగ్రీవంగా సభ్యులు ఎనుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గిరిజనుల చేరువయ్యేలా చూడాలని వారికి పరిశీలకుడు సూచించారు.

మూగ జీవాలకు రోగ నిరోధక టీకాలు తప్పనిసరి

» పశుసంవర్ధక శాఖ ఏడీ రాజారవికుమార్



లకేపుట్టులో పశువుకు టీకా వేస్తున్న ఏడీ, సిబ్బంది

పెదబయలు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పశువుల్లో వ్యాధుల నిరోధానికి టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజారవికుమార్ సూచించారు. బుధవారం సీతగుంట పంచాయతీ లకేపుట్టు గ్రామంలో 45 పశువులు, 80 మేకలు, గొర్రెలకు లంపి (ముద్ద) చర్మవ్యాధి, గాలికుంటు వ్యాధులను నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంపి చర్మ వ్యాధి సోకిన పశువు చర్మంలో గడ్డలు, బొబ్బలు, జ్వరం తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. గాలికుంటు వ్యాధి సోకితే పశువుల నోరు, గిట్టలు, చనుమొనల వద్ద పుళ్లు, బొబ్బలు ఏర్పడతాయన్నారు. ఈ రెండు వ్యాధులను అరికట్టేందుకు టీకాలు వేయించాలని గిరిజన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి, సిబ్బంది మాధవి, మరియా, రాజు,శివరాజు, ట్రైనర్‌లు వీణ, సోనియా, త్రిష, పద్మ పాల్గొన్నారు.

జీవో 3 పునరుద్ధరించాలి: సీపీఎం



మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం

అరకులోయ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జీవో-3 పునరుద్ధరించి గిరిజన యువతకు శత శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ట్రైబల్ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకనాథం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గిరిజన్ భవన్‌లో పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా లోకనాథం పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు కిల్లో సురేంద్ర పార్టీ జెండా ఆవిష్కరించారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం లోకనాథం మాట్లాడుతూ పాడేరు వైద్యకళాశాలలో వందశాతం వైద్య విద్య సీట్లు ఆదివాసీల కేటాయించాలన్నారు. గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పంచాయతీల నిధులు దారిమళ్లించడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు, డ్రైనేజీ, సీసీరోడ్లు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక వసతుల కల్పన నిలిచిపోయిందన్నారు. గ్రామాల్లో విద్యుత్ స్మార్ట్‌మీటర్లతో గిరిజనులు నష్టపోతారని ఆందోళన వ్యక్తంచేశారు. హైడ్రో ప్రాజెక్టులపై చర్చించారు. సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలనర్స, నాయకులు వి.ఉమామహేశ్వరరావు, అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు, బోనంగి చిన్నయ్యపడాల్, పోతురాజు, కె.రామారావు, హైమావతి, మొస్య బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు రేషన్ బియ్యం డోర్ డెలివరీ

గూడెంకొత్తవీధి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు సేల్స్‌మేన్లు రేషన్ బియ్యం డోర్ డెలివరీ చేయాలని స్థానిక తహసీల్దార్ అన్నాజీరావు అన్నారు. బుధవారం జీసీసీ సేల్స్‌మెన్లు, డీలర్లతో తహసీల్దార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో మొదటి 15రోజులు డీఆర్ డిపోలు తెరచి ఉంచాలన్నారు. లబ్ధిదారులు ఏ సమయంలో వచ్చినా రేషన్ పంపిణీ చేయాలన్నారు. వృద్ధులకు నెలాఖరుకి ముందుగానే రేషన్ అందజేయాలన్నారు. కార్యక్రమంలో జీసీసీ సూపరింటెండెంట్ వీరభద్రరావు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొయ్యూరు, జూలై 23 , (ఆంధ్రజ్యోతి) మండలంలోని యూ చీడిపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి హేమంత్ చౌదరి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, అనంతరం విద్యార్థులు సీజన్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓ గంగరాజు, హెచ్‌వి విజయలక్ష్మి, ఏఎన్‌ఎం రాజకుమారి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

» ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర



ముంచంగిపుట్టు నూతన కమిటీతో ఆర్టీసీ జోన్ చైర్మన్ దొన్నుదొర

ముంచంగిపుట్టు, జులై 23 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నట్టు టీడీపీ అరకు ఇన్‌చార్జి, విజయనగరం ఆర్టీసీ జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండలంలోని 23 పంచాయతీలకు చెందిన నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి శ్రమించాలని కోరారు. గ్రామ స్థాయి నుంచే పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలన్నారు.

మండల స్థాయి నూతన కమిటీ

టీడీపీ మండల నూతన కమిటీ ఎన్నిక దొన్నుదొర సమక్షంలో ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షురాలిగా కిల్లో సన్యాసమ్మ, ఉపాధ్యక్షులుగా పి.కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కె.జగత్రాయ్, ఉప కార్యదర్శిగా బి.రామారావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.ప్రభాకర్, కార్యదర్శులుగా కె. ఉర్దోవ్, వి.లక్ష్మణ్, వి.గణపతి, కోశాధికారిగా వి.జగదీశ్వరరావు, ఉప కోశాధికారిగా కె.పద్మనాభం ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కె.బలరాం, నియోజకవర్గం పరిశీలకులు కరణం శివరామకృష్ణ, పార్టీ మండల పరిశీలకుడు వడ్డేలు పాండురాజు, నేతలు బాబూజీ, నాయకులు గడ్డంగి రామ్మూర్తి పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి పీ-4 : జనసేన



సచివాలయ ఉద్యోగిని సన్మానిస్తున్న జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు

చింతపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల అభివృద్ధికి గ్రామ స్థాయిలో ప్రభుత్వం పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తోందని జనసేన మండలాధ్యక్షుడు బుజ్జిబాబు తెలిపారు. బుధవారం తమ్మంగుల పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అధ్యక్షతన పీ-4పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి కుటుంబానికి అందించాలన్నారు. పీ-4పై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో బదిలీపై వెళుతున్న ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

ఆటవస్తువులు, నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు ఆటవస్తువులు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న సీఫా ట్రస్ట్ సీఈఓ

కొయ్యూరు, జూలై 23 , (ఆంధ్రజ్యోతి) : మండలం డౌనూరు పంచాయతీ మర్రిపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటవస్తువులు, నోట్ బుక్స్, విద్యా సామగ్రి సీఫా ట్రస్ట్ సీఈఓ డాక్టర్ శశిప్రభ బుధవారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం చింతామణి నేతృత్వంలో సిఫా ట్రస్ట్ , కేఎస్‌హెచ్ సంస్థ సహకారంతో వీటిని అందజేశారు. గ్రీన్ క్లైమెట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి ఏవీ రత్నం, ఉపా ధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉప తహశీల్దార్‌గా నరేంద్ర



చింతపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఉప తహశీల్దార్‌గా ఎస్. నరేంద్ర బాధ్యతలు స్వీకరించారు. తాజా బదిలీల్లో ఇక్కడ పనిచేస్తున్న డీటీ చంద్రశేఖరరావుని డుంబ్రిగుడ వెళ్లారు. ఆయన స్థానంలో అక్కడ పనిచేస్తున్న నరేంద్రను చింతపల్లి బదిలీచేశారు. ఈ మేరకు బుధవారం ఆయన విధుల్లో చేరారు.

గంజాయి రవాణాపై గట్టి నిఘా

» జి. మాడుగుల సర్కిల్ పరిధిలో ఒక్కరోజులో రూ. 35 లక్షల విలువైన 660 కిలోల గంజాయి స్వాధీనం

» నాలుగు కార్లు సీజ్.. ఆరుగురి అరెస్టు.. ఐదుగురు పరారీ

» డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్ వెల్లడి



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ షహబాజ్ అహమ్మద్

పాడేరురూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి):గంజాయి సాగు రైతులు, గంజాయి రవాణాకు సహకరించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్ హెచ్చరించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గంజాయి నియంత్రణపై గట్టి నిఘాను ఏర్పాటు చేశామన్నారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి నియంత్రణకు సరిహద్దు పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్‌కు అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలో మంగళవారం ఒక్కరోజు జి.మాడుగుల సర్కిల్ పరిధిలోని జి.మాడుగుల, ముంచంగిపుట్టు, పెదబయలు (మూడు) పోలీసు స్టేషన్ల పరిధిలో రూ. 35 లక్షల విలువైన 660 కిలోల గంజాయిని మంగళవారం స్వాధీనం చేసుకుని నాలుగుకార్లు సీజ్ చేసి ఆరుగురిని అరెస్టు చేశామన్నారు. మరో ఐదుగురు పరారయ్యారని, జి.మాడుగుల సమీపంలో వా హన తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వచ్చిన కారును తనిఖీ చేయగా రూ. 1.5 లక్షల విలువైన 30 కిలోల గంజాయిని గుర్తించామన్నారు. ఈ కేసులో ఒ కరు పరారుకాగా ముగ్గురిని అరెస్టు చేసినట్టు చెప్పారు. ముంచంగిపుట్టు పరిధిలోని జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు గ్రామ సమీపంలో రూ. 3.5 లక్షల వి లువైన 70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురిని గుర్తించామన్నారు. వీరిలో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. పెదబయలు మండలం ముసిడిపుట్టు గ్రామ సమీపంలో 2 కార్లలో రూ. 30 లక్షల విలువైన 560 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఒకరిని అరెస్టు చేయగా ఇద్దరు పరారయ్యారన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారంపై 1972 నంబర్‌కు పౌరులు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల సీఐ బి.శ్రీనివాసరావు, పెదబయలు ఎస్ఐ కె.రమణ, ముంచంగిపుట్టు ఎస్ఐ జె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ కూరగాయలు విక్రయం



కూరగాయలను విక్రయిస్తున్న ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది

చింతపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతంలో ఏపీసీఎన్ఎఫ్ సహకారంతో గిరిజన రైతులు పండించిన సేంద్రియ కూరగాయలను బుధవారం వారపు సంతలో విక్రయించారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. ఈమేరకు గిరిజన రైతులకు మంచి ధర అందించేందుకు ఏపీసీఎన్ఎఫ్ ఉద్యోగులు ఆదివాసీలు పండించిన సేంద్రియ కూరగాయలను చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు, పాడేరు, జి.మాడుగుల మండలాల వారపు సంతల్లో విక్రయిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మం డల వ్యవసాయ అధికారి మధుసూదనరావు, ఏపీసీఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ సింహాచలం, ఇన్‌చార్జి మోహన్, సిబ్బంది వెంకట రమణ, కాసులమ్మ, వెంకట్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

» పాడేరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి



కొత్తపాడేరులో కరపత్రాలు అందిస్తున్న గిడ్డి ఈశ్వరి

పాడేరు రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ఆమె కొత్తపాడేరు గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది పాలనలో అందించిన పథకాలను వివరించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డప్పోడి వెం కటరమణ తదితరులు పాల్గొన్నారు. ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లో వెంకట రమేశ్‌నాయుడు బృంద సభ్యులు ఐటీడీఏ రేకుల కాలనీ ప్రాంతంలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కోడా వెంకటసురేశ్‌కుమార్, వర్తన వరలక్ష్మి, వనుగు సురేంద్ర, వియ్యపు శ్రీను, హరి, మధు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు సంబరాలు



గోరింటాకు చూపుతున్న విద్యార్థినులు, అధ్యాపకులు

పాడేరురూరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బుధవారం ఘనంగా ఆషాఢమాస గోరింటాకు సంబరాలను తెలుగు విభాగం అధ్యాపకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్.వనుము చిట్టిబ్బాయి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు ఆట, పాటలు, క్రీడలు, సాంస్కృతిక సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లోనూముందుండాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు చేతులకు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టీఎస్ రసూల్, మహిళా సాధికార శాఖ కన్వీనర్ పి.సౌజన్య, మెంబర్లు టి.సుమిత్ర, వి.జయలక్ష్మి, యు.వారిజ, బిందు, లావణ్య, జీవన, ప్రసన్న, తెలుగుశాఖ ఉపన్యాసకులు డాక్టర్.డి.సునీతదేవి, ఎం.రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమాతో భరోసా: ఏడీఏ



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ తిరుమలరావు

గూడెంకొత్తవీధి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ రైతులు పంటల బీమా చేయించుకోవాలని చింతపల్లి వ్యవసాయ సహాయక సంచాలకులు (ఏడీఏ) బీవీ తిరుమలరావు తెలిపారు. బుధవారం మండలంలోని దుచ్చరపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులు పంటల బీమాను చేయించుకోవడం వల్ల భరోసా కలుగుతుందన్నారు. వరి పంటకు రూ.646, రాగి పంటకు రూ.258, మొక్కజొన్న రూ.501, పసుపు పంటకు రూ. 1,336 ప్రీమియం మీసేవా కేంద్రాల ద్వారా చెల్లించి బీమా పొందాలన్నారు. చింతపల్లి ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బయ్యపురెడ్డి మాట్లాడుతూ గిరిజన రైతులు ఖరీఫ్ సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో మధుసూదనరావు, ఏపీసీఎన్ఎఫ్ ఇన్‌చార్జి వెంకట్, వీహెచ్ఏ సింహాచలం పాల్గొన్నారు.

బోల్తా పడిన ఈ కారు ఎవరిదో?

» వాహనం వదిలేసి వెళ్లిన చోదకులు



చిత్రాయిపుట్టు మలుపు వద్ద గోతిలో బోల్తాపడిన కారు

పెదబయలు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి సీతగుంట పంచాయతీ చిత్రాయిపుట్టు సమీపంలోని మలుపు వద్ద మంగళవారం రాత్రి ఓ కారు అదుపు తప్పి గోతిలో బోల్తా పడింది. అయితే, ఈ కారు ఎవరదనేది తెలియరాలేదు. బుధవారం ఉదయం చిత్రాయిపుట్టు - సంపంగిపుట్టు మధ్య గల కల్వర్టు మలుపు వద్ద (సీజీ 04 హెచ్ఏ 9286) నంబరు గల మారుతి సుజుకి కారు గోతిలో బోల్తాపడి కనిపించింది. సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తే పెద్ద ప్రమాదమే జరిగినట్టు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. అయితే, కారులో ఉన్నవారు సమీపంలో పీహెచ్‌సీకి చికిత్స కోసం వెళ్లలేదు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. అసలు ఆ కారులో ఏముంది? అది ఎవరిది? అనే సందేహాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎస్ఐ కొల్లి రమణ వద్ద ప్రస్తావించగా.. ఈ ప్రమాదం జరిగినట్టు తమ దృష్టికి రాలేదని, కారును తనిఖీ చేసి వివరాలు సేకరిస్తామన్నారు.

గంజాయి, ర్యాగింగ్‌కి దూరంగా ఉండాలి: ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటరమణ

చింతపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గంజాయి, ర్యాగింగ్‌కి దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ వెంకట రమణ అన్నారు. బుధవారం స్థానిక గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి వల్ల యువత విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ స్థితిలో ఏజెన్సీలో గంజాయి సాగు నిరోధానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. జూనియర్స్‌ని సీనియర్ ర్యాగింగ్ చేయరాదన్నారు. అనంతరం చింతపల్లి వారపు సంతలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రిన్సిపాల్ రామేశ్వరం పాల్గొన్నారు.

ఆర్‌వీ నగర్‌లో జీకే వీధి సచివాలయం-2 ప్రారంభం

గూడెంకొత్తవీధి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్‌వీనగర్‌లో తాత్కాలిక జీకేవీధి గ్రామసచివాలయం-2ను ప్రారంభించినట్టు స్థానిక ఎంపీడీవో వై. ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆర్‌వీనగర్‌లో శాశ్వత గ్రామ సచివాలయం భవనం అందుబాటులోలేదన్నారు. దీంతో ఏపీఎఫ్‌డీసీ నివాస గృహంలో సచివాలయంకార్యకలాపాలు నిర్వహించినట్టు చెప్పారు. ఇప్పుడు ఏపీఎఫ్‌డీసీ నివాస గృహాలను సంబంధితశాఖ అధికారులు చేపట్టడం వల్ల వాటిలోకి గ్రామ సచివాలయం-2 మార్పు చేశామన్నారు. ప్రజలు గమనించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శుభద్ర పాల్గొన్నారు.

గిరిజన యువకుడికి ఆర్థిక సాయం

అనంతగిరి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రమాదంలో గాయపడిన మండలంలోని బొర్రా పంచాయతీ కొంట్యాసిమిడి గ్రామానికి చెందిన గిరిజన యువకుడు లవకుశకు జనసేన మండల ఉపాధ్యక్షుడు కె.రమేశ్, తదితరులు ఆర్థిక సాయాన్ని బుధవారం అం దించారు. ఈ కార్యక్రమంలో పెసా కమిటీ ఉపాధ్యక్షుడు ఎం. త్రినాధరావు, వాసుదేవ్, అఖిల్, రమేశ్, చందు, సత్యారావు, హంస్వేన్, తదితరులు పాల్గొన్నారు.



బస్ స్టేషన్ భవనానికి రంగులు.. ఆవరణలో నిర్మించిన సీసీ రోడ్డు

బస్ స్టేషన్ ముస్తాబు

- భవనానికి రంగులు.. చురుగ్గా రోడ్డు నిర్మాణ పనులు
- కృష్ణాదేవిపేటలో ప్రయాణికుల కష్టాలకు చెక్

కృష్ణాదేవిపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలంలోని కృష్ణాదేవిపేట ఆర్టీసీ బస్ స్టేషన్‌కు కొత్త కళ సంతరించుకుంటున్నది. 2017లో టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.50 లక్షలు వెచ్చించి బస్ స్టేషన్ నిర్మించారు. అనంతరం వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరలా చొరవ తీసుకుని రూ.6.5 లక్షలతో సీసీ రోడ్డుతో పాటు మరో రూ.50 వేలతో బస్ స్టేషన్‌లో భవనం మరమ్మతులు చేస్తున్నారు. అలాగే బస్ స్టేషన్ భవనానికి రంగులు వేస్తున్నారు. దీంతో బస్ స్టేషన్ భవనం, పరిసరాలు అందంగా కనిపిస్తుండడంతో ప్రయాణికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక బస్ స్టేషన్‌లో తమ కష్టాలు తీరినట్టేనని వారు సంబరపడుతున్నారు.

చవితి ఉత్సవాల కరప్రతాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ రాజేశ్

నర్సీపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అబీద్ సెంటర్ అయ్యరకవీధిలో వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, గోడ పత్రికలను 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ ఆవిష్కరించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఉత్సవ కమిటీ ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. వినాయకచవితి సందర్భంగా 20 అడుగుల మట్టి విగ్రహం ప్రతిష్ఠించి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నూకాంబికా యువజన కమిటీ సభ్యులు కర్రి అప్పారావు, పెదిరెడ్ల జోగారావు, పెదిరెడ్ల కిరణ్‌కుమార్, లంక వెంకటేశ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ ఆక్రమణలు.. పూడిక తొలగింపు



ఎక్స్‌కవేటర్‌తో పూడిక తీస్తున్న దృశ్యం

రావికమతం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నుంచి తట్టబంద రోడ్డుకు ఆనుకున్న ఉన్న కాలువలో బుధవారం ఆక్రమణలు, పూడిక తొలగించారు. ఈ కాలువపై సిమెంట్ పలకలు వేసి దుకాణాలు ఏర్పాటు చేయడంతో చెత్త తొలగించడానికి అవకాశం లేకపోతోంది. ఫలితంగా కాలువ మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి రోడ్డుపైకి నీరు వచ్చి దుర్గంధం వెదజల్లుతోంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి, ఈవోపీఆర్డీకి స్థానికులు ఫిర్యాదులు చేయడంతో బుధవారం నుంచి చెత్త తొలగింపు కార్యక్రమం చేపడుతున్నారు.

ప్రతీ కుటుంబం ఆర్థికంగా ఎదగాలి: ఎంపీడీవో



వర్కుషాపులో మాట్లాడుతున్న ఎంపీడీవో సువర్ణరాజు

దేవరాపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రతీ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో సువర్ణరాజు అన్నారు. గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపక ప్రణాళిక (వీపీఆర్‌పీ)లో భాగంగా వెలుగు కార్యాలయంలో బుధవారం వర్కుషాపు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కుటుంబం నుంచి సమగ్ర వివరాలు సేకరిస్తుందని చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, పశు సంవర్థక, ఉద్యాన వనశాఖ, మత్స్యశాఖ తదితర శాఖలు గ్రామైక్య సంఘాలు, వీఓఏలుతో వర్కు షాపు నిర్వహించామన్నారు. ఏపీఎం ప్రభాకర్, బ్యాంకు అధికారులు అక్టోబరు 2న జరిగే గ్రామసభలో నివేదిక రూపంలో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పశు వైద్యాధికారి గాయత్రీదేవీ, తదితరులు పాల్గొన్నారు.

మునగ సాగు పైలట్ ప్రాజెక్టుపై సమావేశం



మునగ సాగుపై వెలుగు సిబ్బందితో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

బుచ్చెయ్యపేట, జూలె 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మునగ సాగు పైలట్ ప్రాజెక్ట్‌పై వెలుగు సిబ్బందితో ఎంపీడీవో భానోజీరావు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగ సాగును ప్రోత్సహించి మునగ ఆకు ఫౌడర్ తయారీకి అవసరమైన మిషనరీ ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. గ్రామాలలో మునగ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం 100 ఎకరాలు, 96 మంది రైతులను గుర్తించామని, సూమారు 200 వంద ఎకరాలు గుర్తించాలని వెలుగు సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రాజాబాబు, ఉపాధి పథకం ఏపీవో వరహాలబాబు, వెలుగు సీసీలు, సీఏలు గ్రామైక్య సంఘ సభ్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్ ప్రీమియం చెల్లింపునకు కలెక్టర్ సముఖం

తుమ్మపాల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల హెల్త్ కార్డుల ప్రీమియాన్ని సీఎస్ఆర్ నిధుల నుంచి చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఈశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హెల్త్ కార్డుల రెన్యువల్, ప్రీమియం చెల్లింపు అంశాలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

అప్పుల్లో ఉన్నా హామీలు నేర్చుతున్న చంద్రబాబు

టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు వాసిరెడ్డి ఏసుదాసు



ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

మాడుగుల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధికారంలోకి వచ్చిన సమయంలో రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారని మాడుగుల నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు వాసిరెడ్డి ఏసుదాసు పేర్కొన్నారు. బుధవారం మాడుగుల పట్టణంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాసు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అన్న విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా తల్లికి వందనం ఖాతాల్లో జమ అయ్యిందా? లేదా? అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏ సమస్యలు ఉన్నా నాయకుల ద్వారా అధికారులకు తెలియపరిస్తే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలిన పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా మీ దగ్గరలో ఉన్న నాయకుల ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అద్దెపల్లి జగ్గారావు, పట్టణ కార్యదర్శి వడ్డాది గోపాలవర్మ, క్లస్టర్ ఇన్‌చార్జి పుప్పాల రమేశ్, బూత్ ఇన్‌చార్జిలు కొట్యాడ మల్లిఖార్జునుడు, మంగరాజు, పల్లేల రామచంద్ర మూర్తి, ఎస్‌కె.మస్తాన్, వడ్డే రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వరి నారు చివర్లు తుంచి నాటుకోండి

వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఆదిలక్ష్మి



చౌడువాడలో రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ సిబ్బంది

కె.కోటపాడు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వరి నారు చివర్లను తుంచి నాటుకోవాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ డి.ఆదిలక్ష్మి సూచించారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు ఆమె పలు సూచనలు చేశారు. దీనివల్ల నాట్లు వేసిన వెంటనే కాండంతొలుచు పురుగును నివారించవచ్చునన్నారు. అలాగే నారు తీసే వారం నుంచి పది రోజుల ముందు ఎకరా నారుమడికి 3జి గుళికలను 1.5 కిలో వేసుకొని నారు తీసి నాటుకుంటే పంటకు పురుగులు సోకదని చెప్పారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ డి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను ఆఖరి దమ్ములో వేసి కలియదున్నుకుంటే జింక్ లోపాన్ని సవరించవచ్చని చెప్పారు. సూపర్ ఫాస్ఫేట్ ఎరువులను జింక్ సల్ఫేట్‌తో కలిపి చల్లకూడదన్నారు. గట్లపై కలుపు లేకుండా ఉంచాలని, యూరియా వినియోగం తగ్గించాలని డాక్టర్ వి.చంద్రశేఖర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు సోమశేఖర్, తనకాల అప్పలనాయుడు, బంటు శ్రీను, వీఏఏ రామునాయుడు, రైతులు పాల్గొన్నారు.

నారు మడుల్లో జాగ్రత్తలు పాటించాలి

మాకవరపాలెం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): నారు మడుల్లో జాగ్రత్తలు పాటించాలని ఏవో అప్పారావు సూచించారు. మండలంలోని బూరుగుపాలెం, తూటిపాల గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నారు మడుల్లో జింక్ లోపాన్ని సవరించడానికి తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

రావికమతం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వరి నారుకు ఆశించిన తెగుళ్ల నివారణకు రైతులు తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో రమేశ్‌బాబు సూచించారు. దొండపూడిలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నారుకు అగ్గి, పొడ తెగుళ్లను రైతులు గుర్తించాలని, వాటి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. వరి సాగులో జీవన ఎరువుల వాడకం, వాటి ఉపయోగాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో దొండపూడి రైతు సేవా కేంద్రం సహాయకురాలు భాగ్యలక్ష్మి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వరి నాట్లకు కాలి బాట తప్పనిసరి

దేవరాపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వరి నాట్లు వేసినప్పుడు కాలిబాట తప్పనిసరి అని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, ఆదిలక్ష్మి, ఉమామహేశ్వరరావు చెప్పారు. బుధవారం పెద నందిపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. వరి నారుమడుల నుంచి వరి తీసి వేసే వారం రోజుల ముందు ఐదు సెంట్ల నారు మడికి రెండు కిలోల యూరియా వేయాలన్నారు. వరి ఉడిచేటప్పుడు కాలి బాటలు తీయాలని, దీనివల్ల కలుపు తీయడానికి తక్కువ మంది కూలీలు సరిపోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎల్వై.కాంతమ్మ పాల్గొన్నారు.

సిహెచ్.నాగాపురంలో పొలం పిలుస్తోంది

కృష్ణాదేవిపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలంలోని సిహెచ్.నాగాపురంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి, పత్తి పంటల్లో ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై ఏవో కె.సుధారాణి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు వినియోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యలమంచిలి రఘురామ్, మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, టీడీపీ నేత బొప్పన ప్రసాద్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యం



తురువోలులో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

చీడికాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపీడీవో హేమసుందర్రావు చెప్పారు. తురువోలు గ్రామంలో చెరువు గట్టుపై బుధవారం దాదాపు 150 కొబ్బరి మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకానికి, సంరక్షణకు ప్రభుత్వం నిధులు అందిస్తున్నదన్నారు. మొక్కలు నాటే కార్యక్రమానికి అందరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పథకం ఏపీవో అల్లు గంగునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు బీశ్ల కోటేశ్వరరావు, టీడీపీ జిల్లా నేత రెడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రామ పంచాయతీలో ప్రథమ పౌరుడైన తనను కార్యక్రమానికి ఆహ్వానించలేదని, దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానని సర్పంచ్ మట్టా అప్పారావు తెలిపారు. గ్రామ పంచాయతీలో ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఆహ్వానించాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అని సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ పీటీ.బాబు తదితరులు ప్రశ్నించారు.

శాకంబరిగా లక్ష్మీదేవీ



లక్ష్మీదేవి అమ్మవారు

దేవరాపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆషాడ మాసం మాస శివరాత్రి సందర్భంగా శాకంబరిగా లక్ష్మీదేవీని కూరగాయలుతో అలంకరించారు. బుధవారం పురోహితులు చంద్రమౌళి నాగేశ్వరరావు శర్మ మాట్లాడుతూ ఆషాడమాసం మాస శివరాత్రి అమావాస్య మందు ప్రత్యేక అలంకరణగా పేర్కొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలన

రావికమతం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో భీమునిపట్నం డైట్ లెక్చరర్ సిహెచ్.స్వామి బుధవారం పరిశీలించారు. మట్టవానిపాలెం, టి.అర్జాపురం, చిలకవానిపాలెం పాఠశాలలను సందర్శించి ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, వర్క్ పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ప్రమాణాల మెరుగుకు పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.అప్పలనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

మాడుగుల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు పరిష్కరించేదిశగా సచివాలయ ఉద్యోగులు పనిచేయాలని మాడుగుల మండల పరిషత్ అధ్యక్షులు తాళ్లపురెడ్డి రాజారాం దిశనిర్దేశం చేశారు. బుధవారం ఎంపీడీవో కొంకి అప్పారావు అధ్యక్షతన జరిగిన సచివాలయ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వ్యయప్రయాసలతో వివిధ పనులపై సచివాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పనులు చేసి పంపించాలని కోరారు. ఏ సమస్య వచ్చినా ఎంపీడీవో ద్వారా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిమ్మకట్టు చానల్ తలుపుల పరిశీలన

నాతవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంంలోని రాజుపేట అగ్రహారం దగ్గర పాడైన నిమ్మకట్టు చానల్ తలుపులను ఇరిగేషన్ జేఈ శ్యామ్, మెకానికల్ జేఈ ఉమాశ్రీ బుధవారం పరిశీలించారు. ఖరీఫ్‌లోపు కొత్తగా తలుపులు ఏర్పాటు చేయాలని తాండవ అధికారులను కోరడంతో మెకానికల్ జేఈఈలు వచ్చి పరిశీలించారు. మన్యపురట్ల నీటి సంఘం అధ్యక్షుడు అపన దివాణం మాట్లాడుతూ నిమ్మకట్టు చానల్ దగ్గర పాడైన ఏడు తలుపుల ఏర్పాటుకు రూ.7 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు.

జేపీ అగ్రహారం రైతులకు హైకోర్టులో చుక్కెదురు

- రైతుల రిట్ పిటిషన్ డిస్మిస్ చేసిన న్యాయస్థానం



జేపీ అగ్రహారంలో ఇనాం భూములు, జేపీ అగ్రహారం గ్రామం

రోలుగుంట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకిరాంపురం అగ్రహారం(జేపీ అగ్రహారం) ఇనాం భూముల సమస్యపై హైకోర్టులో గ్రామ రైతులరు చుక్కెదురు అయింది. రైతులు వేసిన రిట్‌పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పునే సమర్థిస్తూ ఇనాం భూముల కొనుగోలుదారులకు అనుకూలంగా తీర్పునిస్తూ రైతుల పిటిషన్‌ను న్యాయమూర్తుల బెంచ్ బుధవారం కొట్టివేసింది. ఆ తీర్పుపై రైతులు రిట్ అప్పీల్ చేయగా, దీన్ని మరలా బుధవారం డిస్మిస్ చేస్తూ కొనుగోలుదారులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కొనుగోలుదారుల తరపున ఓ.మనోహర్‌రెడ్డి, రైతుల తరుపున వీర్రాజు న్యాయవాదులుగా ఉన్నారు. ఇప్పటికే 1/3 భూముల కొనుగోలుదారులకు పోలీసు ప్రొటెక్షన్ ఆదేశాలు కూడా జారీ చేసింది.

గ్రామ పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

చీడికాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకుప ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అప్పలరాజుపురం పంచాయతీ కార్యదర్శి ఎం.వీర్రాజు అన్నారు. గ్రామంలోని పలు డ్రైనేజీల్లో ఉన్న పూడికలను కార్మికులతో బుధవారం తీయించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పసికందు మృతదేహం

కశింకోట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కశింకోట పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మురుగు కాలువలో పసికందు మృత దేహం బుధవారం లభ్యమైంది. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి సీఐ అల్లు స్వామినాయుడుకు, ఐసీడీఎస్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో సీఐ సంఘటనా స్థలానికి చేరుకొని పసికందు మృతదేహం ఇక్కడకు ఎలా వచ్చిందనే దానిపై స్థానికులు, సీసీ ఫుటేజీ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. కాగా అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను పిలిపించి ఈ శిశువు ఎవరిదనే అంశాలపై ఆరా తీశారు. తాజాగా గర్భిణులు ఈ ప్రాంతంలో ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిశువు మృతదేహాన్ని అట్టపెట్టెలో ఉంచి అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. కాగా శిశువు మృతదేహం కాలువలో పడేశారన్న వార్త తెలుసుకున్న స్థానికులు చూసి కలత చెందారు.

నారుమడి యాజమాన్యం కీలకం

పాయకరావుపేట రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వరి సాగులో నారుమడి యాజమాన్యం కీలకమని ఏవో ఆది నారాయణ అన్నారు. మండలంలోని గోపాలపట్నం, మంగవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు తీసుకునే సరైన యాజమాన్య పద్ధతులు దిగుబడిని ప్రభావితం చేస్తాయన్నారు. జింకు లోపం నివారణకు లీటరు నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ కలిపి పిచికారీ చేయాలన్నారు. నారు ముదరక ముందే నాట్లు వేయాలన్నారు. ఈ సమయంలో ఆశించే తామర పురుగుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నీరు పాపారావు, వ్యవసాయ సిబ్బంది రమ్య, రైతులు పాల్గొన్నారు.

పెట్టుగొళ్లపల్లిలో పొలం పిలుస్తోంది..

ఎస్.రాయవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెట్టుగొళ్లపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలమంచిలి ఏడీఏ జాహ్నవి, ఏవో సౌజన్య, జిల్లా వనరుల కేంద్రం ఏవో విజేత, కొక్కిరాపల్లి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శిరీష తదితరులు గ్రామంలోని పలు నారుమడులను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అంతేకాకుండా సేంద్రియ ఎరువులను ఉపయోగించి ఏ విధంగా నారు మడులు వేసుకోవాలి, విత్తన శుద్ధితో పాటు ఆరోగ్యవంతమైన ఆకు పెంచడానికి తీసుకోఅల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో బ్యూటీషియన్ కోర్సు

నర్సీపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో బ్యూటీషియన్ కోర్సు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు తెలిపారు. ఈ కోర్సు నిర్వహణకు ట్రైనీ కావాలని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు బయోడేటాతో డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో సంప్రదించాలని చెప్పారు. సోమవారం నుంచి బ్యూటీషియన్ కోర్సు తరగతులు మొదలుకానున్నాయని తెలిపారు. కోర్సు నేర్చుకోవాలనుకునే వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

నర్సీపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటలు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఏవీఎస్ఎం అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని పెద బొడ్డేపల్లి, శారదానగర్, బ్యాంక్ కాలనీ, నర్సీపట్నం మెయిన్ రోడ్డు, సుబ్బారాయుడుపాలెం, కుసర్లపూడి, జానకిరామ పురం, ధర్మసాగరం, జోగినాథునిపాలెం, చెట్టుపల్లి, గురొందరపాలెం, నిండుకొండ, వెలంకాయపాలెంలో విద్యుత్ సరఫరాల నిలిపి వేయడం జరుగుతుందని, వినియోగదారలు సహరించాలని కోరారు.

దేవరాపల్లిలో..

దేవరాపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాకపల్లి ఫీడర్‌లో తిమిరాం, వాకపల్లి, మారేపల్లి, మామిడిపల్లి, చీడికాడ మండలం నీలంపేట, కొత్తూరు గ్రామాలకు సరఫరా ఉండదని ఏఈఈ కర్రి శంకరరావు తెలిపారు. విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపర్చడానికి అలమండ ఫీడర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు ములకలాపల్లి, కొత్తపెంట, ఎన్‌జీనగరం, కె.కోటపాడు 33 కేవీ లైన్ బికింతాడ, మేడచర్ల వరకు నాలుగు కిలోమీటర్ల వరకు పనులు జరుగుతాయన్నారు.

పశువులకు టీకాలు వేయించండి

రోలుగుంట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): సంకరజాతి పశువుల్లో ప్రాణాంతకమైన వ్యాధి నివారణకు రైతులు విధిగా టీకాలు వేయించుకోవాలని రోలుగుంట పశు వైద్యాధికారి డా.నూకేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రోలుగుంటలో ఈ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎంపీటీసీ సభ్యుడు సుర్ల రామకృష్ణ, సర్పంచ్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వానే మాట్లాడుతూ ఈ వ్యాధి వల్ల పశువులకు చర్మంపై పెద్ద బిళలు ఏర్పడడం, తీవ్రంగా జ్వరం రావడం వలన నీరసంతో మరణించవచ్చునన్నారు. వ్యాధి సోకిన పశువుల్లో పాలు దిగుబడి తగ్గిపోతుందన్నారు. మండలంలోని 24 పంచాయతీల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేశ్వరి, అన్నపూర్ణ, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులను పట్టించిన డ్రోన్ కెమెరా

నర్సీపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): బహింగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని సీఐ రేవతమ్మ తెలిపారు. గంజాయి తరలించే మార్గాలను, ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గుర్తించడానికి బుధవారం నీలంపేట, గబ్బాడ, సాదుపాలక ప్రాంతంలో డ్రోన్ కెమెరాను ఉపయోగించినట్టు ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో సాదుపాలక వద్ద బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురు మందుబాబులను డ్రోన్ పసిగట్టినట్టు తెలిపారు. ఎస్ఐ రాజారావు, సిబ్బంది వెళ్లి వారిని పట్టుకున్నారని తెలిపారు.

బెల్టు దుకాణంపై దాడి

నర్సీపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమలాపురంలో ఏడు మద్యం సీసాలతో గొల్లు తాతబ్బాయిని అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ సునీల్‌కుమార్ తెలిపారు. బుధవారం మద్యంలో సీసాలతో వెళ్తుండగా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.

28న వికాస మ్యాక్స్ మహాజన సభ

చోడవరం,జూలై 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక వికాస మ్యాక్స్ పరస్పర సహకార పొదుపు సంఘం మహాజన సభ ఈ నెల 28ని సోమవారం నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్షురాలు కె.నాగమణి తెలిపారు. మహాజన సభకు హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కష్టపడితే ఎక్కడైనా గుర్తింపు

చీడికాడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కష్టపడి పనిచేసే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎక్కడైనా మంచి గుర్తింపు ఉంటుందని తురువోలు హైస్కూల్ హెచ్‌ఎం రామకృష్ణ అన్నారు. తురువోలు హైస్కూల్ నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు వేరొక పాఠశాలకు వెళ్లగా, వేరే పాఠశాల నుంచి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు జీపీఎ.నాయుడు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో వినూత్న బోధన

విశాఖపట్నం, జూలై 23 (ఆంధ్రజ్యోతి):

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో వినూత్న విద్యా బోధనకు శ్రీకారం చుట్టారు. పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నడుస్తున్న కేజీబీవీల్లో స్టడీ అవర్స్‌ను అమలు చేస్తుంటారు. అయితే ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినులకు వారానికి ఐదు రోజులు స్లిప్ టెస్టులు నిర్వహించే షెడ్యూల్‌ను ఈ నెల 15న ప్రారంభించారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ముగిసే వరకు ఈ షెడ్యూల్‌ను అమలు చేయాలని కేజీబీవీ ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు వచ్చాయి.

ఎనిమిది నుంచి ఇంటర్ వరకు ప్రతి రోజూ స్లిప్ టెస్టులు

- వారానికి ఐదు రోజులు ఉదయం ఆరు గంటలకే నిర్వహణ
- విద్యాసంవత్సరం ముగిసే వరకు టైమ్‌టేబుల్ అమలు


భీమిలి కేజీబీవీలో ఉదయం ఆరు గంటలకు స్లిప్‌టెస్టులు రాస్తున్న విద్యార్థినులు

జిల్లాలో ఆనందపురం, భీమిలి, పద్మనాభంలో కేజీబీవీలు ఉన్నాయి. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సెక్షన్‌కు 40 మంది చొప్పున బాలికలకు ప్రవేశం కల్పిస్తారు. ఈ ఏడాది ప్రవేశాల ప్రక్రియ పూర్తవడంతో భీమిలిలో ఆరు నుంచి ఇంటర్ వరకు 280 మంది, ఆనందపురం, పద్మనాభంలో 260 మందికి పైగా బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. విద్యార్థినులంతా పూర్తిగా చదువుపై దృష్టి సారించే చర్యల్లో భాగంగా స్టడీ అవర్స్, స్లిప్ టెస్టుల నిర్వహణ చేపట్టాలని కేజీబీవీ డైరెక్టర్ దేవానందరెడ్డి ఇటీవల షెడ్యూల్ జారీ చేశారు. ఇందులో భాగంగా రాత్రి పది గంటల వరకు స్టడీ అవర్స్ అమలుచేయాలని పేర్కొన్నారు. దీనికి 'విజయపథం' అని పేరు పెట్టారు. ఆ మరుసటి రోజు ఉదయం 5 గంటలకు తిరిగి స్టడీ అవర్‌ను ప్రారంభించి ఆరు గంటలకు స్లిప్ టెస్టు నిర్వహించాలని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు దీనిని ఈ నెల 15వ తేదీ నుంచి అమలులోకి తెచ్చారు. ఆరు, ఏడు తరగతులకు రోజు విడిచి రోజు స్లిప్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. ఎనిమిది నుంచి ఇంటర్ వరకు మంగళవారం నుంచి శనివారం వరకు రోజూ టెస్టులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతిరోజూ తెల్లవారుజామున స్టడీ అవర్, స్లిప్ టెస్టులను విద్యాలయం ఆవరణలోనే విద్యార్థినులంతా కింద కూర్చుని పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేశారు. తరగతి గదుల్లో కాకుండా ఆరుబయట చల్లని, ఆహ్లాదకరమైన వాతావరణంలో స్టడీ అవర్, స్లిప్ టెస్టులను నిర్వహించడం వల్ల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సమగ్రశిక్షా అభియాన్ ఏపీసీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కాగా మంగళవారం నుంచి ఉదయం పూట ఆరుబయట నిర్వహించే స్లిప్ టెస్టులకు సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా నెటిజన్ల నుంచి మంచి స్పందన లభించింది.

రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొప్పాక శేషు

సబ్బవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆరిపాక గ్రామానికి చెందిన (రేషన్ డీలర్) కొప్పాక శేషు ఎన్నికయ్యారు. మంగళవారం విజయవాడలో జరిగిన రాష్ట్ర రేషన్ డీలర్ల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో శేషుని (ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి) ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఆయన ఇంతకు ముందు సబ్బవరం మండల డీలర్ల సంఘం అధ్యక్షుడిగా, అనకాపల్లి జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన శేషుకు మండల, జిల్లా డీలర్ల సంఘాల సభ్యులు, మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు అభినందనలు తెలిపారు.


కొప్పాక శేషు

శభాష్ జగదీశ్!

ఆకట్టుకుంటున్న గిరిజన యువకుడి పాటలు

- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంపై మూడు గీతాలు
- అనిల్ కుమార్, గద్దర్ నరసన్నలతో ఆలాపన
- విడుదల చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- ఫోన్ చేసి అభినందించిన విద్యా శాఖ మంత్రి లోకేశ్
- రెండేళ్ల క్రితం యువగళంపై పాట..


జగదీశ్ రచించిన పాటలను ఆవిష్కరిస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

చింతపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి):

గూడెంకొత్తవీధి మండలం లక్కవరపుపేట గ్రామానికి చెందిన గిరిజన యువకుడు సుర్ల జగదీశ్... కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాసిన పాటలు ఆకట్టుకుంటున్నాయి. 'జై జై చంద్రన్న నిన్ను ఆపేదెవడన్న.. ముందడుగు వెయ్యి', 'వస్తున్నాడు.. అదిగో కదిలొస్తున్నడు అదిగో అదిగో రాష్ట్ర భవిష్యత్తు మార్చేదిశగా', 'రావాలి సైకిల్.. రాష్ట్రాన్ని ఏలాలి సైకిల్' పాటలను రచించిన ఆయన వీటిని ప్రముఖ గాయకులు అనిల్ కుమార్, గద్దర్ నరసన్నలతో పాడించాడు. ఈ పాటలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఇటీవల విశాఖపట్నంలో ఆవిష్కరించారు. జగదీశ్ రాసిన పాటలను ఆలకించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్.. రచయిత జగదీశ్‌కు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలియజేశారు.

లక్కవరపుపేట గ్రామానికి చెందిన సుర్ల జగదీశ్ డిగ్రీ పూర్తి చేసి సినిమాలపై ఆసక్తితో 2002లో పాటలు రాయడం ప్రారంభించారు. మిస్టర్ పెళ్లికొడుకు సినిమాలో 'మాటలురాని మనస్సు చేసే మౌనగారడి ఏమిటి', క్రేజీ సినిమాలో 'అర్జున..అర్జున ముద్దుఇయ్యరా' పాటలను పాడాడు. ధారకొండ ధారాలమ్మ, పాడేరు మోదకొండమ్మ విశిష్టతను వివరిస్తూ ఆరు పాటలు రాసి, ఆయనే స్వయంగా గానం చేశాడు. ఈ పాటలకు గిరిజన ప్రాంతంలో మంచి ఆదరణ లభించింది. ప్రస్తుత చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుతో రెండేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఆయన ఆర్థిక సహకారంతో 2023లో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంబంధించి 'వస్తుందదుగో..యువగళం' అనే పాటను రాసి, ప్రముఖ గాయకుడు గద్దర్ నర్సన్నతో పాడించారు. ఈ పాటను నెల్లూరులో నారా లోకేశ్ చేతులమీదుగా విడుదల చేయించారు. ఈ పాటకు మంచి గుర్తింపు వచ్చింది. తాజాగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలపై మూడు పాటలను జగదీశ్ రాశాడు. వీటిని ప్రముఖ గాయకులు అనిల్ కుమార్, గద్దర్ నరసన్నలతో పాడించి, నాలుగు రోజుల క్రితం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతులమీదుగా విశాఖలో ఆవిష్కరించారు. ఈ పాటలను ఆలకించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్.. మూడు రోజుల క్రితం జగదీశ్‌కు ఫోన్ చేసి అభినందించారు.

రాష్ట్ర అభివృద్ధిపై మరో మూడు పాటలు



చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడానికి మరో మూడు పాటలు రాస్తున్నాను. ఇంతకుముందు రాసిన పాటలను మంత్రి నారా లోకేశ్ అభినందించడంతో నాలో నూతనోత్సాహం కలిగింది. వచ్చే నెలలో ఈ పాటలు విడుదల చేస్తాం.

\- సుర్ల జగదీశ్, గాయకుడు, రచయిత, లక్కవరపుపేట

పరిశ్రమల కోసం భూములు తీసుకోవద్దు

- ఎమ్మెల్యే రాజుకు పలు గ్రామాల రైతులు వినతి

బుచ్చెయ్యపేట, జూలై 22 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమల ఏర్పాటు కోసం పంటలు పండే భూములను తీసుకోవద్దంటూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు బుధవారం చోడవరం వెళ్లి, ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మల్లాం, భూపతిపాలెం, అప్పన్నపాలెం, ఆర్.భీమవరం, చిన భీమవరం, ఆర్.శివరాంపురం గ్రామాల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కు కోసం 954 ఎకరాలను సేకరించనున్నట్టు అధికారులు చెప్పారన్నారు. ఇందులో 430 ఎకరాలు జిరాయితీ, 479 ఎకరాలు డి.పట్టా భూములు వుండగా, ప్రభుత్వ భూమి 45 ఎకరాలు మాత్రమే వుందన్నారు. పరిశ్రమల కోసం భూములు తీసుకుంటే తాము జీవనోపాధి కోల్పోతామని, అందువల్ల భూ సేకరణ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకునేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, టీడీపీ నాయకులు దొండా నరేశ్, దొండా గిరిబాబు, సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ, దొడ్డి కిశోర్, పలువురు రైతులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే రాజుకు వినతిపత్రం ఇస్తున్న ఇండస్ట్రియల్ పార్కు ప్రతిపాదిత గ్రామాల రైతులు

తహసీల్దార్‌కు ప్రజా సంఘాలు వినతి..

మండలంలో ఇండస్ట్రియల్ పార్కు కోసం భూ సేకరణ ప్రతిపాదనను విరమించుకోవాలని సీపీఎం అనుబంధ రైతు కూలీ సంఘం, సీఐటీయూ నాయకులు బుధవారం తహసీల్దార్ లక్ష్మిని కలిసి విజ్ఞప్తి చేశారు. బలవంతపు భూ సేకరణను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోన మోహన్, నందవరపు భాస్కరరావు, ఎస్వీ నాయుడు, గొర్లి రాజు, చింతల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలకు పూర్వ వైభవం

... 5వ పేజీ తరువాయి

డీఎంఎఫ్ నుంచి రూ.1.37 కోట్లు మంజూరు చేశారు. పోతుకొండ గెడ్డ నుంచి అనకాపల్లి మండలం బొజ్జన్నకొండ, పులికాలువ ఛానెల్, అనకాపల్లి ఆవఖండం, అచ్చెన్న కాలువ, ఎల్లయ్యకాలువ, గౌరమ్మ గెడ్డి కాలువ, చెర్లోపాలెం మీదుగా ఆవఖండం వరకు సుమారు పది మీటర్ల వెడల్పు వున్న పంట కాలువలతోపాటు పిల్ల కాలువల్లో కూడా పూడిక తీత పనులు చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు ఈ నెలాఖరుకు పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ పనులు పూర్తయితే అనకాపల్లి మండలంలో దాదాపు 5,300 ఎకరాలకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాగునీరు అందుతుంది. కాగా అనకాపల్లి మండలం సిరసపల్లిలోని ఆవ కాలువ నుంచి మునగపాక మండలం ఉమ్మలాడ మీదుగా కొండకర్ల ఆవ వరకు 6.21 కిలోమీటర్ల పొడవుగల పంట కాలువలో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఉమ్మలాడలో కృష్ణంరాజు కాలువ నుంచి సుమారు 7.5 కిలోమీటర్ల పొడవున కొండకర్ల ఆవ వరకు పూడిక తీయడంతో కొత్త కాలువలా దర్శనమిస్తున్నది.

సాగునీటి కష్టాలు తొలగించాలని..

విజయకృష్ణన్, జిల్లా కలెక్టర్



సాగునీటి కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో నీరు సరిగా ప్రవహించక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా ఆయకట్టు చివరి భూముల్లో పంటలు సరిగా పండక అన్నదాతలు పెట్టుబడి నష్టపోతున్నారు. ఈ సమస్యల నుంచి రైతులను గట్టెక్కించాలన్న ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం, జిల్లా మినరల్ ఫండ్ నిధులతోపాటు జలవనరుల శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పంట కాలువల్లో పూడికలు తీస్తున్నాం.

ఆలయ స్థలం అన్యాక్రాంతం

... 5వ పేజీ తరువాయి

ఆనుకుని ఉన్న సుమారు 25 సెంట్ల స్థలాన్ని దానం చేశారు. తరతరాలుగా ఆ కుటుంబానికి చెందిన వారే ఆలయ ధర్మకర్తగా ఉంటున్నారు. వ్యవసాయ భూమిని వీరే సాగుచేసుకుంటూ ఆలయాన్ని నిర్వహిస్తున్నారు. కాగా రామాలయం వద్ద సర్వే నంబరు 75/2లో వున్న సుమారు 25 సెంట్ల స్థలాన్ని ఇటీవల చదును చేశారు. ప్లాట్లుగా వేసి అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ స్థలాన్ని తమ పేరున వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని కొంతకాలంగా రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్టు సమాచారం. ఈ విషయంలో సహకరించాలని హోం మంత్రి అనితను కోరగా.. ఆమె ససేమిరా అన్నట్టు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆలయానికి చెందిన స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రహదారి ఛిద్రం

... 5వ పేజీ తరువాయి

పూర్ణా థియేటర్ సమీపంలో, ఐటీఐ కాలనీ, ఐటీఐ కాలేజీ వద్ద మురుగునీరు రోడ్డుపైకి వచ్చేస్తున్నది. రహదారిపై పలుచోట్ల పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి డ్రైనేజీ కాలువల్లో పూడిక తీయించడంతోపాటు రోడ్డుపైకి మురుగునీరు రాకుండా చర్యలు చేపట్టాలని, లేకపోతే మరింత ఛిద్రం అయ్యే ప్రమాదం వుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రైం... crime news

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

పాయకరావుపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గుల్లిపాడు-నర్సీపట్నం రోడ్ రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.శ్రీనివాసరావు అందించిన వివరాల ప్రకారం.. బుధవారం రైలులో ప్రయాణిస్తూ సుమారు 50 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి గుల్లిపాడు, నర్సీపట్నం రోడ్ రైల్వే స్టేషన్ల మధ్య ప్రమాదవశాత్తూ జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేయగా మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. అతని ఒంటిపై పసుపుపచ్చ రంగు ఫుల్ హ్యాండ్స్ షర్టు, నలుపురంగు ఫుల్ ప్యాంట్ ఉన్నాయని, చేతిపై దుర్గ అని హిందీలో పచ్చబొట్టు ఉందని తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని తుని ప్రభుత్వాస్పత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు. వివరాలు తెలిసినవారు రైల్వే పోలీస్ స్టేషన్ లేదా సెల్ నంబరు .94906 19020ను సంప్రతించాలని ఆయన తెలిపారు.

బాలికను వేధించిన యువకుడిపై పోక్సో కేసు

- పోలీసులు చిత్రహింసలు పెట్టినట్టు న్యాయాధికారికి నిందితుడి ఫిర్యాదు
- మర్మాంగంపై అగరువత్తితో కాల్చినట్టు ఆరోపణ
- విచారణకు మేజిస్ట్రేట్ ఆదేశం

విశాఖపట్నం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో బాలికను వేధింపులకు గురిచేశాడనే అభియోగంపై రామకృష్ణ (25) అనే యువకుడిని పోక్సో చట్టం కింద అరెస్టు చేసి, మంగళవారం రిమాండ్‌కు తరలించినట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. వన్‌టౌన్‌లోని రంగిరీజు వీధిలో నివాసం ఉంటున్న రామకృష్ణ అదే ప్రాంతానికి చెందిన ఒక బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. బాలిక తిరస్కరించడంతో ఆమె ఇంటికి వెళ్లి చంపేస్తానని బెదిరించాడు. దీంతో బాలిక తండ్రి ఆదివారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రామకృష్ణను వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. హార్బర్ ఏసీపీ కాళిదాసు సోమవారం పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం మంగళవారం న్యాయాధికారి వద్ద హాజరుపరిచారు. అయితే ఆదివారం తనను స్టేషన్‌లో ఉంచినప్పుడు సీఐ దాలిబాబు ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీను, రైటర్ సంతోష్ కలిసి తనను చిత్రహింసలకు గురిచేశారని, మర్మాంగంపై అగరవత్తితో కాల్చడంతో తీవ్రగాయాలయ్యాయని న్యాయాధికారికి నిందితుడు ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో నిందితుడికి రిమాండ్ విధించిన మెజిస్ట్రేట్...ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీ శంఖబ్రతబాగ్చీని ఆదేశించినట్టు సమాచారం. మెజిస్ట్రేట్ ఆదేశాలతో సీపీ శంఖబ్రతబాగ్చి దీనిపై హార్బర్ ఏసీపీని వివరణ కోరారు. తాను నిందితుడిని సోమవారం అరెస్టు చేశానని, నిందితుడి మర్మాంగంపై గాయపరిచిన ఘటన ఆదివారం జరిగిందని, సోమవారం తనకు ఆ విషయాన్ని స్టేషన్ సిబ్బందిగానీ, నిందితుడుగానీ చెప్పలేదని వివరణ ఇచ్చినట్టు సమాచారం. నిందితుడిని స్టేషన్‌లో చిత్రహింసలకు గురిచేసిన విషయం బయటకు పొక్కడంతో సీపీ ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది.

విస్సన్నపేట భూ అక్రమాలపై విచారణ జరపాలని వినతి

అనకాపల్లి కలెక్టరేట్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కశింకోట మండలం బయ్యవరం రెవెన్యూ పరిధిలోని విస్సన్నపేట గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణంపై విచారణ జరపాలని కలెక్టర్ విజయకృష్ణన్‌ను జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి కోరారు. బుధవారం కలెక్టర్‌ను ఆమె చాంబర్‌లో గోపి, జనసేన నాయకుడు అప్పికొండ గణేశ్ కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాచపల్లిలో సంయుక్త సర్వే

... 5వ పేజీ తరువాయి

చేపట్టారు. మరోవైపు రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. దీంతో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదం తలెత్తింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరు శాఖల అధికారులు సంయుక్త సర్వే చేపట్టారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య హద్దులను ఏర్పాటు చేశారు. అయితే వాకరోడ్డు నిర్మాణం అటవీ భూమిలో నుంచి జరుగుతున్నట్టు ప్రతిపక్షం ప్రచారం చేస్తుండడంతో దీనిపై స్పష్టత ఇచ్చేందుకు మళ్లీ సర్వే చేయాలని టీడీపీ నాయకులు అల్లు రామునాయుడు, నందకిశోర్‌తో పాటు పలువురు రైతులు డిమాండ్ చేశారు. దీంతో గత వారం సర్వే చేసిన అధికారులు.. వాకరోడ్డు నిర్మాణం పూర్తిగా రెవెన్యూ భూమిలో చేపట్టినట్టు ధ్రువీకరించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. అయితే 737 సర్వే నంబరులో రెవెన్యూ భూమి ఎంత? అటవీ శాఖ భూమి ఎంత? అన్నది రెండు రోజుల్లో తెలియజేస్తామని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గోపాలరాజు, డీఎఫ్‌వో శామ్యూల్, తహసీల్దార్ వెంకటరమణ, అటవీ శాఖ రేంజర్ పి.,రాజేశ్వరరావు, మండల సర్వేయర్ బి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు నోటీసులు

... 5వ పేజీ తరువాయి

కొలిక్కిరాలేదు. రోడ్లు, డ్రైనేజీ కాలువలు, విద్యుత్తు, మురుగునీటి శుద్ధి యూనిట్, వాటర్ ట్యాంక్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఫ్లాట్లు అప్పగించడంలో జాప్యం కారణంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రుణాలు మంజూరైన వారు.. నెలవారీ కిస్తీలు చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి లేఖలు వస్తున్నాయి.

డిసెంబరునాటికి ఇళ్ల అప్పగింత?

టిడ్కో గృహాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించి డిసెంబరు నాటికి లబ్ధిదారులకు ఫ్లాట్లు అప్పగించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని ఏపీ టిడ్కో రాష్ట్ర సమన్వయకర్త చదలవాడ నాగబాబు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరలో మొదలుపెట్టే అవకాశం వుందన్నారు.

విశాఖ నా గుండెల్లో ఉంటుంది

... 5వ పేజీ తరువాయి

ప్రేమించడం మాత్రమే తనకు తెలుసునన్నారు. తాను జీవితంలో ఒక స్థాయికి చేరుకునేందుకు అన్నయ్య, వదిన ఎంతగానో కృషిచేశారని, అందుకే గెలిచిన తరువాత వారి పాదాల వద్ద తన శిరస్సును పెట్టానన్నారు. తనకు అతిపెద్ద హిట్ ఇవ్వాలన్న ఉద్దేశంతో రత్నం ఒక కథను చెప్పారన్నారు. ఈ సినిమాను 40 శాతం క్రిష్ డైరెక్ట్ చేశారని, కొన్ని కారణాల వల్ల ఆయన ప్రాజెక్టు నుంచి పక్కకు వెళ్లిపోయినప్పటికీ జ్యోతి అద్భుతంగా డైరెక్ట్ చేశారన్నారు. తక్కువ సమయంలో ఎఫెక్టివ్‌గా సినిమాను తీసినట్టు వెల్లడించారు. కోహినూర్ వజ్రాన్ని తీసుకువచ్చే క్రమంలో ఎదురయ్యే అనుభవాలు వంటివన్నీ ఆసక్తికరంగా చిత్రీకరించినట్టు తెలిపారు.


కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, బండారు, పంచకర్ల, సుందరపు, వంశీకృష్ణ, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	87.00
లైవ్ ధర	107.00
విత్ స్కిన్	184.00
స్కిన్ లెస్	194.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	485
విజయనగరం	489
శ్రీకాకుళం	489